## విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9666033186
9866092624

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:256 | volume:1, Issue:256 | బుధవారం 15 ఏప్రిల్ 2026 పేజీలు : 8 వెల : 3.00

PUBLISHED: KARIMNAGAR,HYDERABAD CMD&EDITOR:BHUPATHI SANTHOSH

## ప్రధానికి రేవంత్ బహిరంగ లేఖ..



**హైదరాబాద్:** లోక్‌సభ నియోజకవర్గాల పెంపు, మహిళా రిజర్వేషన్ బిల్లులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకు బహిరంగ లేఖ రాశారు. కీలక అంశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ లేఖలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, దాన్ని లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టవద్దని కోరారు. రెండు వేర్వేరు అంశాలను కలిపి అమలు చేయడం వల్ల అనవసర సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే పునర్విభజన చేపడితే జనాభా నియంత్రణలో ముందంజలో ఉన్న రాష్ట్రాలు నష్టపోతాయని అన్నారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గకుండా చూడాలని ప్రధాని మోదీని కోరారు. దేశ సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సమతుల్యతతో నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇలాంటి కీలక నిర్ణయాలపై అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సంపూర్ణ చర్చల అనంతరం నిర్ణయాలు తీసుకోవడం అవసరమని తెలిపారు. లోక్‌సభ పునర్విభజన బిల్లు ద్వారా ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగకుండా చూడాలని, దేశ సమగ్రతకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీ, ఎస్టీ హామీలపై కాంగ్రెస్‌పై విమర్శలు: కేటీఆర్



**హైదరాబాద్:** ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి తెలియజేయాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హామీలలో ఒక్కటీ అమలు కాలేదని కేటీఆర్ విమర్శించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రారంభించిన ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా వేలాది మంది విద్యార్థులు విదేశాల్లో చదివే అవకాశం పొందారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇవ్వాల్సిన నిధులను ఇప్పటికీ విడుదల చేయలేదని ఆరోపించారు. ఏడు వేల మంది విద్యార్థులకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటం సరికాదని ఆయన వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేకపోతుందని విమర్శించారు. సామాజిక న్యాయం విషయంలో కాంగ్రెస్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకపోతే ప్రజల్లోకి వెళ్లి నిజాలు తెలియజేస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

## సామాజిక సమరసత మహోత్సవం...




**గాంధీనగర్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో 'సామాజిక సమరసత మహోత్సవం' ఘనంగా నిర్వహించబడింది. గాంధీనగర్‌లోని లోక్‌భవన్‌లో జరిగిన ఈ విశిష్ట కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముఖ్య అతిథిగా విచ్చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, ఆమె సభికులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశాభివృద్ధిలో సామాజిక సామరస్యం పోషించే పాత్రను వివరిస్తూ, అంబేద్కర్ ఆశించిన సమసమాజ స్థాపన దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మన దేశం సమ్మిళిత మరియు సమానత్వంతో కూడిన అభివృద్ధిని సాధించాలంటే సమాజంలోని అన్ని వర్గాల మధ్య సామరస్య ధోరణి అత్యవసరమని రాష్ట్రపతి ముర్ము గారు స్పష్టం చేశారు. ఐక్యత లేని సమాజం సుస్థిరమైన పురోగతిని సాధించలేదని, అందుకే సమరసత అనేది దేశాభివృద్ధికి మూలాధారమని ఆమె అభిప్రాయపడ్డారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశంలో ప్రతి పౌరుడు మరో పౌరుడి గౌరవాన్ని, హక్కులను గౌరవించినప్పుడే బాబాసాహెబ్ కన్న కలలు నిజమవుతాయని పేర్కొన్నారు. ఈ మహోత్సవం ప్రజల్లో సోదరభావాన్ని పెంపొందించడానికి ఒక వేదికగా నిలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. సామాజిక సామరస్యాన్ని పటిష్టం చేయడంలో విద్య యొక్క ప్రాముఖ్యతను రాష్ట్రపతి ప్రత్యేకంగా నొక్కి చెప్పారు. కేవలం అక్షరాస్యత మాత్రమే కాకుండా, విలువలతో కూడిన సమగ్ర విద్య విద్యార్థులలో సామాజిక స్పృహను పెంపొందిస్తుందని వివరించారు. విద్య అనేది వ్యక్తుల మధ్య ఉన్న అడ్డుగోడలను తొలగించి, అందరినీ ఏకం చేసే శక్తిగా ఉండాలని కోరారు. అంబేద్కర్ గారు కూడా విద్య ద్వారానే అణగారిన వర్గాల విముక్తి సాధ్యమని నమ్మారని, నేటి విద్యా వ్యవస్థ ఆ దిశగా యువతను తీర్చిదిద్దాలని ఆమె సూచించారు. ఈ మహోత్సవంలో గుజరాత్ గవర్నర్, ముఖ్యమంత్రి మరియు ఇతర ఉ న్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా గాంధీనగర్‌లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై రాష్ట్రపతి ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రపతి స్వయంగా ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం గిరిజన మరియు వెనుకబడిన వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం జరిగే పోరాటంలో ఈ మహోత్సవం ఒక మైలురాయిగా నిలిచిపోతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ముచ్చటగా ముగ్గురు...



**ఖమ్మం:** రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మంత్రిగారి ఆహ్వానం మేరకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆయన గృహానికి విచ్చేశారు. ముగ్గురు కీలక నేతలు ఒకే వేదికపై కలవడం రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సమావేశం సాంప్రదాయ రాజకీయ భేటీలకు భిన్నంగా, ఎంతో ఆత్మీయ వాతావరణంలో సాగింది. తేనీటి విందుతో ప్రారంభమైన ఈ సమావేశంలో నేతలు సరదాగా ముచ్చటిస్తూ పలు అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. రాజకీయాల మధ్యలో కూడా ఇలాంటి స్నేహపూర్వక సమావేశాలు నేతల మధ్య అవగాహనను పెంచడంలో కీలకమని భావిస్తున్నారు. ఖమ్మం జిల్లా రాజకీయాల పరంగా కూడా ఈ సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది. జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, ప్రజల్లో పార్టీ ప్రభావం పెంపు వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. స్థానిక నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా జిల్లాలో పార్టీ స్థితిని మెరుగుపరచాలని నేతలు భావిస్తున్నట్లు సమాచారం. ఈ సమావేశం ద్వారా నేతల మధ్య సాన్నిహిత్యం మరింత బలపడినట్లు స్పష్టమైంది. నాయకత్వ స్థాయిలో ఐక్యత ఉంటేనే కేడర్‌లో ఉత్సాహం పెరుగుతుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ భేటీ ద్వారా పార్టీ కార్యకర్తలకు కూడా ఒక సానుకూల సందేశం వెళ్లినట్లు భావిస్తున్నారు. సామాన్యంగా రాజకీయ సమావేశాలు కఠిన చర్చలతో సాగుతాయి. అయితే ఈ సమావేశం మాత్రం ఆత్మీయతతో నిండిపోయి ప్రత్యేకతను సంతరించుకుంది. నేతలు పరస్పరం అనుభవాలు పంచుకోవడం, నవ్వులతో సమయాన్ని గడపడం వంటి దృశ్యాలు ఈ సమావేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మొత్తానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసంలో జరిగిన ఈ సమావేశం కేవలం ఒక రాజకీయ భేటీ మాత్రమే కాకుండా, నేతల మధ్య ఐక్యత, స్నేహపూర్వకత, సమన్వయానికి ప్రతీకగా నిలిచింది. భవిష్యత్ రాజకీయాలకు ఇది ఒక దిశానిర్దేశంగా మారే అవకాశముందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ఛత్తీస్‌గఢ్ వేదాంత పవర్ ప్లాంట్‌లో భారీ పేలుడు



**ఛత్తీస్‌గఢ్:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని శక్తి జిల్లాలో భారీ విషాద ఘటన చోటుచేసుకుంది. సింగితరాయ్ గ్రామంలోని వేదాంత పవర్ ప్లాంట్‌లో బాయిలర్ ట్యూబ్ పేలడంతో 9 మంది కార్మికులు మృతి చెందగా, 30 మందికి పైగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన మధ్యాహ్న సమయంలో కార్మికులు విధుల్లో ఉండగా సంభవించింది. బాయిలర్‌లో సాంకేతిక వైఫల్యం తలెత్తడంతో ఒక్కసారిగా భారీ పేలుడు చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో అక్కడే పలువురు ప్రాణాలు కోల్పోయారు. పేలుడు తర్వాత కార్మికులు ప్లాంట్ నుంచి బయటకు పరుగులు తీసే క్రమంలో తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు సమాచారం. దీంతో మరికొందరు గాయాలపాలయ్యారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మరికొందరు కార్మికులు ప్లాంట్ లోపల చిక్కుకుని ఉండొొచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వారిని రక్షించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఘటన స్థలంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. బాధిత కుటుంబాలకు అధికారులు సాంత్వన తెలిపారు.

## లోక్‌సభ సీట్లు 850కు పెంపు?



**న్యూఢిల్లీ:** దేశ రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే నియోజకవర్గాల పునర్విభజన బిల్లు త్వరలో పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. ఈ బిల్లు ప్రకారం ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లు 850కు పెరిగే అవకాశముందని సమాచారం. కేంద్ర ప్రభుత్వం ఈ నెల 16న పునర్విభజన బిల్లుతో పాటు మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. ఇందుకు సంబంధించి పార్లమెంటరీ వ్యవహారాల శాఖ ఎంపీలకు ఇప్పటికే సమాచారం అందించి, బిల్లుల ప్రతులను పంపినట్లు తెలుస్తోంది. పునర్విభజన బిల్లు ప్రకారం రాష్ట్రాల్లో సుమారు 815 సీట్లు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 సీట్లు ఉండేలా పెంపు జరగవచ్చని అంచనా ఉంది. ఈ మార్పులతో లోక్‌సభ మొత్తం సభ్యుల సంఖ్య గణనీయంగా పెరగనుంది. బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక డీలిమిటేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేసి సీట్ల పెంపు ప్రక్రియను వేగవంతం చేయనుంది. ఈ మార్పులను 2029 సాధారణ ఎన్నికల నాటికి అమలు చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. సీట్ల పెంపుతో పాటు ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా పెరిగే అవకాశం ఉంది. తాజా జనగణన ఆధారంగా రిజర్వేషన్లను నిర్ణయించే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. అన్ని రాష్ట్రాల్లో సగటున లోక్‌సభ, అసెంబ్లీ సీట్లను సుమారు 50 శాతం వరకు పెంచే ప్రతిపాదన ఉందని సమాచారం. ఈ నిర్ణయం అమలైతే దేశ రాజకీయ సమీకరణల్లో గణనీయ మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు...



**రామాయంపేట ఏప్రిల్ 14 ( మన వార్త ప్రతినిధి )**మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో మంగళవారం రాజ్యాంగ సృష్టికర్త, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 135వ జయంతి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎస్సై బాలరాజు, స్థానిక సర్పంచ్ స్రవంతి రాజేందర్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అరైవ్ – అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే తాను ఎస్ఐ పదవిలో కొనసాగుతున్నానని ఎస్ఐ బాలరాజు తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంతో ముందు చూపుతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రచించారని పేర్కొన్నారు. రాజ్యాంగ హక్కులు అందరికీ కల్పించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బాలరాజు, సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా, ఉప సర్పంచ్ బాబు నాయక్, గ్రామ కార్యదర్శి ధనలక్ష్మి,వార్డు సభ్యులు బిల్లం మల్లారెడ్డి, మనవ, సందీప్ కుమార్, మైలారం బాబు, భారతి, శని శెట్టి సందీప్ కుమార్ గుప్తా, మైలారం లావణ్య, కాట్రియాల రిబుక, మైలారం శ్యామల, మాజీ సర్పంచ్ మైలారం శ్యామ్, బిక్షపతి,అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు మైలారం బాబు, ఉపాధ్యక్షులు కమల్, రాగిశెట్టి ప్రశాంత్, క్యాషియర్ మైలారం శ్రీధర్, రాజు, భాను, శ్రీకాంత్,స్వామి, రవి కిషన్,తదితరులు పాల్గొన్నారు

## సిరికొండలో ఘనంగా హిందూ సమ్మేళనం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలకు విశిష్ట అతిథుల రాక



**సిరికొండ, ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి):** జై శ్రీరామ్ నినాదాలతో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సిరికొండలో హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 22వ తేదీ బుధవారం జరగనున్న ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా శ్రీ శ్రీ శ్రీ కేదారానంద స్వామీ (మంగి మహారాజ్), పలుగుట్ట నందిపేట్ హాజరుకానున్నారు.ఈ సమ్మేళనంలో సంఘం తరఫున ప్రముఖ వక్తగా డా. వారే దస్తగిరి, విభాగ్ ప్రచార ప్రముఖ్ పాల్గొని ప్రసంగించనున్నారు. అలాగే మహిళా వక్తగా సామాజిక కార్యకర్త భార్గవి కల్యాణి పాల్గొని మహిళల పాత్రపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయనున్నారు.హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, యువతలో దేశభక్తి పెంపొందించడం లక్ష్యంగా ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్థానికులు,పరిసర గ్రామ ప్రజలు,కార్యకర్తలు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి సిరికొండ హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు తల్లా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కనగందుల సతీష్, ప్రధాన కార్యదర్శి బూర్గుల రమేష్, క్యాషియర్ గొల్లపల్లి సురేష్ వ్యవహరిస్తున్నారు భారీ సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## సిరికొండలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ



**సిరికొండ, ఏప్రిల్ 14 (మన వార్త)** ఈ రోజు సిరికొండ మండల కేంద్రంలో 135వ. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రసంగాలు నిర్వహించారు. సిరికొండ గ్రామ సర్పంచ్ మల్లెల సాయి చరణ్ మాట్లాడుతూ, సమానత్వం, సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన కృషి గురించి వివరించారు.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ జీవితంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గం ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సిరికొండ గ్రామ పంచాయతీ సెక్రటరీ వినీల్ (ఎం ఆర్ పి ఎస్) మండలాధ్యక్షులు మొట్టల దీపక్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మొట్టల రాము గ్రామ సర్పంచ్ మల్లెల సాయి చరణ్ ,ఉప సర్పంచ్ తెలంగాణ ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షుడు బాలయ్య,గ్యామా శోభన్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్, బీజేపీ మండల అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,పిప్పెర సంజీవ్,వార్డు సభ్యులు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రం పోషణ్ పక్వాడలో చిరుధాన్యాలపై అవగాహన...



**చిన్న శంకరంపేట ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి )** బర్గర్లు పిజ్జాలు తినకూడదని ఆకుకూరలే ఆరోగ్యానికి ఎంతో మేలని ఆకుకూరలలో ఎన్నో పోషక విలువలు ఉంటాయని మూడవ అంగన్వాడి టీచర్ నాగరాణి తెలిపారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని 3వ అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పప్పు ఆకుకూరలలో లభించే పోషక పదార్థాలపై తల్లిదండ్రులకు, గర్భిణీలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ హాజరై పోషక పదార్థాలపై పలు సూచనలు సలహాలు తెలియజేశారు, పిల్లలతో ప్లేకార్డులు పట్టి పోషణ ర్యాలీ నిర్వహించారు, ఆరోగ్యకరమైన ఆహారం అందించడానికి ప్రతిజ్ఞ చేయించారు, ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ నాగరాణి మాట్లాడుతూ చిరుధాన్యాలతో పాటు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని ఆకుకూరలలో పోషక పదార్థాలు ఎక్కువగా ఉంటాయని ఆకుకూరలు ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామని ఆమె సూచించారు, ఎవరు కూడా జంక్ ఫుడ్ తినకూడదని బేకరీలలో జంక్ ఫుడ్ తిన్నట్లయితే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ ఉపసర్పంచ్ భానుప్రసాద్, వార్డు సభ్యురాలు స్వరూప, అంగన్వాడి టీచర్ లు నాగమని, నాగరాణి, ఆయ రేణుక, విద్యార్థుల తల్లి తండ్రులు, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల రామడుగులో అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహణ– సమానత్వానికి మార్గదర్శి అంబేద్కర్



**సిరికొండ, ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి):**తాళ్ల రామడుగు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్.ఐ ఎల్. రామ్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అమోఘమని తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు విద్యను సాధించి, అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని, యువత ముఖ్యంగా ఆయన ఆలోచనలను అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితోనే ప్రజాపాలన...

**–దేశం గర్వించ దగ్గ రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్...**

**–అంబేద్కర్ జయంతి సభలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత...**



**మధిర, ఏప్రిల్ 14( మన వార్త )**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత కొనియాడారు.మధిర మున్సిపాలిటీ 4వ వార్డు ఇల్లందులపాడులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఆ వార్డు పెద్దలు,యువకులు అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వేచ్ఛాయుత భారతావని కోసం దేశం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు.ఆయన రాసిన రాజ్యాంగ విలువలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంక్షేమం సామాజిక న్యాయం ధ్యేయంగా మధిర మున్సిపాలిటీ నూతన పాలకవర్గం పనిచేస్తుంది అని అన్నారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా,75 ఏళ్లుగా నిలిచిన రాజ్యాంగ విలువలను గౌరవించి,సామాన్యుడికి న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు, సామినేని రామనాథం, చావా వెంకటేశ్వరరావు, బోడిపూడి గోపీనాథ్, తాళ్లూరి రాధా కుమార్, తాళ్లూరి భాస్కర్, మారేపోగు లాజర్, కోట.సుబ్బారావు,నంద్రు సువార్త,సంగేపు రామారావు,రవి,శ్యామ్, రాజు,కశీభంపాటి,మురళీ,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన మహనీయుడు జయంతి వేడుకలు...



**చిన్న శంకరంపేట ఏప్రిల్ 14 ( మన వార్త ప్రతినిధి)**సమాజంలో అసమానతను తొలగించడానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేసిన మహా గొప్ప వ్యక్తి అని చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకొని చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహాలకు దళిత సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు, ఖాజాపూర్ లో బాలస్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీమాన్ రెడ్డి స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ ఎస్సై నారాయణ గౌడ్ ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆర్థికంగా నెల ఒప్పుకొని అసమానతలను దూరం చేసినప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలగన్న సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన వారం అవుతామని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని వారు తెలిపారు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని వారు తెలిపారు, యువత పెడదారిన పోకుండా ఉన్నత చదువులు చదివి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని చిన్న చిన్న దేశాలు సాధించని స్వేచ్ఛ భారతదేశం సాధించిందంటే కేవలం అది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి అని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్, ఎస్సై నారాయణ గౌడ్, ఉపసర్పంచ్ భాను ప్రసాద్ మాజీ సర్పంచులు శ్రీమాన్ రెడ్డి, రాజిరెడ్డి, ఖాజాపూర్ సర్పంచ్ బాలస్వామి, తీగుళ్ల బిక్షపతి, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు రామచంద్రం, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య, ఎంఆర్పిఎస్ నాయకులు మురళి, బందెల సాయిలు, మాల మహానాడు వ్యవస్థాపక నాయకులు మైసయ్య, సాయిలు, యాదగిరి, నారాయణ, ఎరుకలి గంగవ్వ, జహంగీర్, శ్రీమాన్, జావీద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్ట్ ఆపకపోతే మరోఉద్యమం...

**–రాష్ట్ర ఫుడ్ కమీషన్ ఛైర్మెన్ గోళి శ్రీనివాస్ రెడ్డి...**



**కల్వకుర్తి ఏప్రిల్ 14 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం లో రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ గొల్లపల్లి రిజర్వాయర్ వాళ్ళ చివరి ఆయకట్టు ప్రాంతమైన కల్వకుర్తి చాలా అన్యాయం జరుగుతుందని.కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ఉదృతంగా నడుస్తున్న2001సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు 2.5 లక్షల ఎకరాలకు నీళ్ళిస్తామని ప్రగల్బాలు పలికి కేవలం 50 వేల ఎకరాలకు పరిమితం చేసిఈప్రాంతానికిఅన్యాయంచేశారు.తెలంగాణఆవిర్భావము తరువాత తోలి ముఖ్యమంత్రి కెసిఆర్ 20 టీఎంసీ ల నిల్వ సామర్థ్యం గలరిజర్వాయర్లనునిర్మించేందుకుసర్వేకుఆదేశించారు.దీనికి సంబంధించి దాదాపు 40రిజర్వాయర్లునిర్మించడానికి అనువుగా వున్నా అప్పటికే పాలమూర్ రంగారెడ్డి పనులకు అడుగులు పడటం పెద్ద రిజర్వాయర్లు కంప్లీట్ కావడంనీళ్లువచ్చిరైతులభూములకువిలువపెరగడంతో వారికిఇబ్బందిఉండకూడదనిరిజర్వాయర్లను వాయిదా వేశారు.కానీ ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ పేరిట డబ్బులు దండుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుతం చూస్తున్నారు కాబట్టి ఈ ప్రాజెక్ట్ ను వాయిదా వేయాలి దీనిపై ప్రభుత్వం స్పందించకుండా ఉంటే ఉద్యమాలు చేసైనా ఇక్కడి రైతాంగాన్ని కాపాడుకుంటాం

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ముషీర్ నగర్‌లో చలివేంద్రం ఏర్పాటు




**సిరికొండ, ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి):**న్యూస్ రిపోర్ట్:ముషీర్ నగర్ గ్రామంలో ఈరోజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వేసవికాలంలో గ్రామ ప్రజలకు చల్లని, శుద్ధి చేసిన మినరల్ వాటర్ అందుబాటులో ఉండేలా పంచాయతీ కార్యాలయం తరఫున చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పిపావత్ లష్కర్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజల సేవ చేయడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు వేసవి వేడి నుంచి ఉపశమనం కలిగించే విధంగా ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధోని మోహన్, మాజీ సర్పంచ్ సరోజన దరిసింగ్, గ్రామ కార్యదర్శి బాధవత్ మోహన్, వార్డు సభ్యులు గురిజలా నరేందర్, పిపావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ యువకులు నందు, రమేష్, భూషణ్, మోతీసింగ్ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఖుర్దు లింగంపల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



**గంభీరావుపేట (మన వార్త ప్రతినిధి) ఏప్రిల్ 14** గంభీరావుపేట మండలం ఖుర్దులింగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేస్తున్న చల్ల నర్సయ్య పద్మ దంపతులకు నూతన పట్టు వస్త్రాలను ప్రభుత్వం ద్వారా అందించి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన వారికి శుభాకాంక్షలు హమీద్ గారు తెలిపారు,ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి కూడు గుడ్డా నీడ కల్పించాలని ఎన్నికల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని ఈరోజు ఇల్లు లేని నిరుపేదలందరూ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని తెలంగాణ రాష్ట్రంలో అనేక గృహప్రవేశాలు కన్నుల పండుగగా ఆనందంతో నిరుపేదలు హర్షిస్తా ఉన్నారు అని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం నాడు శ్రీమతి ఇందిరాగాంధీ ఖరీఫ్ హటావో నినాదంతో అనేక ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించిన దాఖలాలు ఎన్నో ఉన్నాయన్నారు,కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు బడుగు బలహీన వర్గాలకు అండదండగా ఉంటుందన్నారు, ఈ సందర్భంగా లబ్ధి పొందిన వారు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించిన ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ గారికి సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో హమీద్ గారితో పాటు ఇందిరమ్మ కమిటీ మెంబర్ వేషాల ఎంకటి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శనిగరపు శంకర్ పార్టీ సీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్ మరియు గ్రామ వార్డు సభ్యులు పెద్దలు తదీతరులు పాల్గొన్నారు,

## న్యావనంది గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**సిరికొండ ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి):**సిరికొండ మండలం న్యా వనంది గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డిఆర్.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దీపా నరేందర్, ఉపసర్పంచ్ గంగాధర్, డైరెక్టర్ ముత్తేన్నలు ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం అంబేద్కర్ ఆశయాలను కొనియాడుతూ నినాదాలు చేశారు.ఈ వేడుకల్లో న్యా వనంది గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు, స్థానిక నాయకులు, మేధావులు పాల్గొని అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పాల్గొన్నవారు పేర్కొన్నారు.

## రావుట్ల గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**సిరికొండ, ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి):**నిజామాబాద్ జిల్లా రూరల్ పరిధిలోని సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ కొడిగేలా రాజుకుమార్ మొదటగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జై భీమ్"శ్రీ నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రావుట్ల గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. గ్రామ ప్రజల సమిష్టి సహకారంతో ఈ జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

## సిరికొండలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా కాంగ్రెస్ నాయకుల నివాళులు



**సిరికొండ, ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈరోజు సిరికొండలో మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు.నాయకులు అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాకరం రవి, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మొట్టల రాము, దేగం సాయన్న, ఉప సర్పంచ్ గ్యామా శోభన్, గ్రామ శాఖ నాయకుడు దిగంబర్ తదితర మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు హాల్ టికెట్లు విడుదల

**సిరికొండ, ఏప్రిల్ 14 (మన వార్త ప్రతినిధి):**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ లో 2026-27 విద్యా సంవత్సరానికి నిర్వహించనున్న ప్రవేశ పరీక్షల హాల్ టికెట్లు విడుదలయ్యాయి. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో వెల్లడించారు.విద్యార్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 19వ తేదీ (ఆదివారం) ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.పరీక్షా సమయాల వివరాలు ఇలా ఉన్నాయి:6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు జరుగుతుంది.7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రవేశ పరీక్షలు మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు నిర్వహించబడతాయి.విద్యార్థులు ముందుగానే హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని, పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి హాజరుకావాలని ప్రిన్సిపాల్ సూచించారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను సమయానికి సిద్ధం చేసి పరీక్షలకు పంపించాలని కోరారు.మరిన్ని వివరాల కోసం పాఠశాలలో సంప్రదించవచ్చు లేదా 9490771237 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చు.

## సర్పంచ్ పెండల అశోక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135 జయంతి వేడుకలు



**వెంకటాపూర్ రామప్ప 14 మన వార్త ప్రతినిధి** తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు-.ఱతీ,,దనసరి.అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల.అశోక్ సూచనలమేరకు,,భారత రాజ్యాంగ నిర్మాత,భావిభారత భవిష్యత్తు ప్రధాత ఱతీ,,బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా,,వెంకటాపూర్ మండల రామానుజాపూర్ గ్రామ సర్పంచ్-పెండెల.అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించగా,,అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్ డైరెక్టర్-బైరెడ్డి.భగవాన్ రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వారితోపాటు గ్రామంలోని సీనియర్ నాయకులు జిల్లా,మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా సంఘాల నాయకురాళ్లు మరియు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు

**ములుగు జిల్లా ఏప్రిల్ 14 మన వార్తా ప్రతినిధి** ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా, కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల



చంద్రకళ బిక్షపతి జిల్లా కలెక్టర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ తో కలిసి పాల్గొని ఉత్సవాన్ని ప్రారంభించారు.మొదటగా బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన భారీ ర్యాలీ ప్రజల్లో ప్రత్యేక చైతన్యాన్ని కలిగించింది. ఈ ర్యాలీలో ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ ఆశయాలను గౌరవంగా స్మరించుకున్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా, సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ప్రతి భారతీయుడికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో అసమానతలను తొలగించి, న్యాయం, సమానత్వం, సోదరభావం నెలకొల్పడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్ , అదనపు కలెక్టర్, ఆర్డీవో, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా మున్సిపల్ కౌన్సిలర్లు, అంబేద్కర్ జయంతి కమిటీ చైర్మన్ జన్ను రవి , వైస్ చైర్మన్ మిమ్మల్ని నరసయ్య ఉత్సవ కమిటీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## సాటి లేని జాతి నిర్మాత బీ. ఆర్. అంబేద్కర్...

**-టి యూ డబ్ల్యు జే (హెచ్-143) రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్...**

**-మహనీయుడి ఆలోచనల్ని ప్రతిబింబిస్తున్న మోడీ పాలన...**

**-వడాయిగూడెంలో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14.** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం



వడాయిగూడెం గ్రామంలో మంగళవారం రోజు గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు టీయూడబ్ల్యూజే (హెచ్-143) రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , గ్రామ సర్పంచ్ నీల శిరీష ఓం ప్రకాష్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోట అంజయ్యలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానిక పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుండు ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ.. సామాజిక సంస్కర్తగా, భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా, భారత దేశపు తొలి న్యాయ శాఖ మంత్రిగా అంబేద్కర్ పోషించిన పాత్ర మన జాతి నిర్మాణంలో కీలక పాత్ర వహించిందన్నారు. నేడు ఆయన 135వ జయంతిని దేశం మొత్తం గొప్పగా జరుపుకుంటుందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడిని జాతి నిర్మాణంలో భాగమయ్యేలా కృషి చేసేందుకు అడుగులు వేయించడంలో ఆయన ఆలోచనలోని అసాధారణ స్ఫూర్తి ప్రేరణ చాలా ఉపయోగపడతాయని తెలిపారు. భారత 77 ఏళ్ల స్వతంత్రాన్ని పురస్కరించు కొని దేశవ్యాప్తంగా 'స్వాతంత్ర్య అమ్మృత మహోత్సవాలు' జరుపుకుంటున్న నేపథ్యంలో అంబేద్కర్ ఆలోచనలోని గాంభీర్యాన్ని జాతి నిర్మాతగా ఆయన పోషించిన పాత్ర , దేశాన్ని గొప్ప శక్తిగా ఎదిగేలా , సామాజికంగా అన్ని వర్గాలను బలోపేతం చేసేలా ఆయన పోషించిన పాత్ర , దేశాన్ని గొప్ప శక్తిగా ఎదిగేలా , సామాజికంగా అన్ని వర్గాలను బలోపేతం చేసేలా ఆయన చేపట్టిన చర్యలను పరిపూర్ణంగా ప్రతిఫలింప చేయాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి మీద ఉందని పేర్కొన్నారు. ఆర్థికవేత్తగా, చురుకైన రాజకీయ నాయకుడిగా, ప్రసిద్ధ న్యాయవాదిగా , గొప్ప జాతీయ చట్టసభ సభ్యుడిగా , అద్భుతమైన పండితుడిగా , విజ్ఞాన ఖని ఆయన ఆచార్యుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన దేశం నిర్మాణానికి అసాధారణ కృషి చేశారని తెలిపారు. పంచాయతీ సెక్రటరీ ఆమని, ఉప సర్పంచ్ సుక్కల శంకర్, వార్డు సభ్యులు బబ్బూరి సభిత, పబ్బాల ఉమ, బబ్బూరి భరత్ గౌడ్, కోట సుధాకర్, కోట సుధావాణి, కోట దీప, నాయకులు రాసాల నర్సింహ యాదవ్, జక్కుల చంద్రయ్య యాదవ్, గుండు రవి, మాజీ సర్పంచ్ కోట పెద్ద స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు కోట చంద్రశేఖర్, కోట చిన్న స్వామి, కోట ఉపేందర్, కోట అంజనేయులు, కోట సుధాకర్, కోట స్వామి దాసు, కోట పోషయ్య, కోట ముత్యాలు, కోట రాజయ్య, కోట యాదగిరి, కోట భాను, కోట సాయి, కోట వెంకటేష్, కోట చందు, నోముల నర్సింహ తదితరులున్నారు.

## యాదాద్రిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...

**-నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట




పట్టణంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అంబేద్కర్ విగ్రహానికి పులామాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రోజు అవగహన కల్పించడం కోసం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలచే ప్రతినిధులచే ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాను. భారత రాజ్యాంగ రూపకర్తగా , సామాజిక న్యాయానికి మార్గదర్శిగా , అణ గారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ , విద్యను ఆయుధంగా తీసుకుని ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించి , భారతదేశానికి గొప్ప దిశా నిర్దేశం చేశారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన చేసిన గొప్ప కృషి. సమాజంలో ఉన్న అస మానతలను తొలగించేందుకు , కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం ఎన్నటికీ మరువలేనిది. "విద్య పొందండి సంఘటిత మవండి పోరాడండి" అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకం.ప్రభుత్వం కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పేదలు , దళితులు , బీసీల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా కృషి కొనసాగుతోంది. యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని చదువులో ముందుండి , సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలి. సమానత్వం , సోదర భావం , న్యాయం అనే విలువలను మన జీవితంలో ఆచరించాలి. చివరగా మనమందరం కలిసి అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమానత్వ సమాజాన్ని నిర్మించేందుకు కట్టుబడి ఉండాలిని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసింది అంబేద్కర్...

**-ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం...**

**-ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి...**

**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14** డా. బి. ఆర్. అంబేద్కర్ సమాజంలో అణగారిన




వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తెలిపారు. మంగళవారం రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా , అంబేద్కర్ విగ్రహం వద్ద , భువనగిరి పట్టణములో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం , భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , భువనగిరి ఆర్ డి ఓ కృష్ణా రెడ్డి , మున్సిపల్ శ్రీ వాణి , వైస్ చైర్మన్ మంజుల , జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ అవేజ్ చిస్తీ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేణుక బాబురావు , ప్రజా ప్రతినిధులు , యస్.సి సంఘం సభ్యులు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. అంబేద్కర్ చిన్నప్పటి నుంచే అనేక సామాజిక వివక్షలు , కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ , విద్యపై ఆసక్తిని కోల్పోకుండా కృషి చేసి ఉన్నత స్థాయికి ఎదిగారు. విద్య , సామాజిక చైతన్యం ద్వారా మాత్రమే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా , సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగాన్ని గొప్ప మహానుభావుడని అన్నారు. దళితులు , వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాటం చేశారు. భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతే కాకుండా , విద్య ద్వారా మాత్రమే సామాజిక , ఆర్థిక పురోగతి సాధ్యమని , యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి , జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి , ప్రజా ప్రతినిధులు , ఎస్సీ సంఘ నాయకులు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**-మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఏప్రిల్ 14 మన వార్త :**అల్వాల్ అంబేద్కర్ నగర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ప్రముఖ నాయకుడు మైనంపల్లి హనుమంతరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయానికి ప్రతీక అయిన డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. సమానత్వం, న్యాయం, హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత అంబేద్కర్ సేవలను నాయకులు స్మరించుకున్నారు. మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన ఆలోచనలు సమాజానికి ఎప్పటికీ దిక్సూచిగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి హాజరై వేడుకలను పర్యవేక్షించారు. అలాగే శ్రీశైలం యాదవ్, సర్వేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కొండల్ రెడ్డి, దేవ తదితర నాయకులు పాల్గొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొని డా. బి.ఆర్. అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం గౌరవప్రదమైన వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.




## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన లీలా గ్రూప్ చైర్మన్...




**రామాయంపేట ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మండలం జమ్మల తండా గ్రామంలో సురేష్ అనూష నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి లీలా గ్రూప్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ మోహన్ నాయక్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదోడి సొంతింటి కల నెరవేర్చడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం తేవడం జరిగిందని పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలను ఆదుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో జమ్మల తండా సర్పంచ్ బన్సీరాథోడ్, పర్వతాపూర్ సర్పంచ్ తార్య, ఉపసర్పంచ్ బిక్షపతి, పాలకవర్గ సభ్యులు ముత్యాలి భాయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండు, కమ్లియ, గోపాల్, శివ లాల్, మహారాజ్, మంగ్య, బలరాం, శ్రీనివాస్, మదన్, జగన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే దేశానికి మార్గదర్శకం...

**-ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14** డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే భారతదేశానికి మార్గదర్శకం అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం , సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున భారత రాజ్యాంగ నిర్మాత , భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14న జన్మించిన ఆయన అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం శ్రమించారని అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ సమానత్వం , సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని , దేశ ప్రజల హక్కులను కాపాడు కోవడంలో అంబేద్కర్ ఆలోచనలు మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏండి ఇమ్రాన్ , ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు , సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ , నాయకులు బద్ధశీ వెంకట్ రెడ్డి , ముంతాజ్ బేగం , లక్ష్మి , నిర్మల , రాజు , చింటూ , శ్యామ్ , రాజశేఖర్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## అల్వాల్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు సీఐ ప్రశాంత్ నివాళులు



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఏప్రిల్ 14 మన వార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఓల్డ్ అల్వాల్ ప్రాంతంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఓల్డ్ అల్వాల్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అల్వాల్ సీఐ ప్రశాంత్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, స్వాతంత్ర్యం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ కి నివాళులు అర్పించారు. కార్యక్రమం శాంతియుతంగా, గౌరవప్రదంగా కొనసాగింది.

## పాలిటెక్నిక్ ప్రత్యేకత ఉద్యోగ అవకాశాల పై అవగాహన

**జహీరాబాద్, ఏప్రిల్ 14 (మన వార్త):** పాలిటెక్నిక్ డిప్లొమా ప్రత్యేకత, భవిష్యత్తు లో ఉద్యోగ ఉపాధి అవకాశాల పై పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పదవ తరగతి విద్యార్థులకు పోలిసెట్ ఎంట్రన్స్ 2026 ప్రచారం లో భాగంగా సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన ఆదేశాల మేరకు శ్రీ సంగమేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రంజోల్ అధ్యాపకులు జహీరాబాద్ లోని కసబ్ మహోల్లా లో గల ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి పరీక్షా కేంద్రం వద్ద విద్యార్ధులకు, వారి తల్లి తండ్రులకు అవగాహన కల్పించారు. పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల ప్రత్యేకత, ఉద్యోగాల అవకాశాల గురించి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యావ్యవస్థ మార్పులను వివరించారు. టీజీ పోలిసెట్ దరఖాస్తులను ఏప్రిల్ 20 వ తేదీ వరకు స్వీకరిస్తామని, దరఖాస్తు ఫీజు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ. 250, ఇతరులకు రూ. 500 కాగా, తగిన ఫీజు పదవ తరగతి హాల్ టికెట్ తో ఎటువంటి అదనపు రుసుము లేకుండా ఆన్లైన్ లో పోలిసెట్ దరఖాస్తు నేరుగా కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి సునీల్ కుమార్, సీహెచ్ లింగస్వామి పాల్గొన్నారు.




## అంబేద్కర్ ఆశయాల సాధనే మా ధ్యేయం...

**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**-హైదరాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొన మంగళవారం రోజు భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించగా ఈ ర్యాలీలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక నాయకులు , కార్యకర్తలు , యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకున్న అనంతరం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమాన హక్కులు కల్పించే గొప్ప గ్రంథమని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం , సమానత్వం సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం , జిల్లా అధికారులు , చైర్మన్లు , స్థానిక ప్రజాప్రతినిధులు , అన్ని పార్టీల నాయకులు , స్వచ్ఛంద సంస్థల ప్రతి నిధులు , ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు...

**-వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి...**

**చిన్న శంకరంపేట ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి )**రేణుక ఎల్లమ్మ అమ్మవారి కృపతో మెదక్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ ఎం. పద్మ దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండలంలోని అంబాజీపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి 2వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో మంగళవారం మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో ఈ పరాభవనామ సంవత్సరంలో మంచి వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని, రైతులు ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పద్మ దేవేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలుకూరి లక్ష్మారెడ్డి, డా. సత్యనారాయణ, అంబాజీపేట గ్రామ నాయకులు కొమురవెల్లి నార గౌడ్, సుంకరి చంద్ర గౌడ్, కొమురవెల్లి మల్లేష్ గౌడ్, ఎల్లాగౌడ్, స్వామి గౌడ్, సాన మోహన్, రాజ్ కుమార్, తాళ్ల ఈశ్వర్, సుంకరి నాగరాజు, సుంకరి ప్రభు గౌడ్, కొమురవెల్లి బన్నీ, విఠల్, నర్సింలు, ముఖ్య నాయకులు, గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## బీమ్ వారియర్స్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు వెంకటపురం గ్రామంలో అత్యంత వైభవంగా జరిగాయి



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 14: (మన వార్తా ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల్, వెంకటాపూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ 135,వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నుత్యాలతో వెంకటాపూర్ గ్రామంలోని నిర్వహించారు అక్షర విందు' పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో ఒక గొప్ప సామాజిక చైతన్యాన్ని, పండుగ వాతావరణాన్ని నింపింది మహనీయులకు ఘన నివాళి, అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలోని మహనీయులందరి విగ్రహాలకు పూలమాలలు వేసి బీమ్ వారియర్స్ సభ్యులు మరియు గ్రామస్తులు ఘనంగా నివాళులర్పించారు ఈ వేడుకలో చిన్నారులకే ప్రథమ ప్రాధాన్యతనిచ్చారు. బాబాసాహెబ్ విగ్రహానికి చిన్న పిల్లలే తమ చిన్ని చేతులతో పూలమాలలు వేసి నివాళులర్పించడం అందరినీ ఆకట్టుకుంది మహనీయుని పుట్టినరోజును పురస్కరించుకుని, గ్రామంలోని చిన్నారులందరి సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించారు. పిల్లల కేరింతలు, ఉత్సాహం మధ్య ఈ వేడుక కనులపండువగా సాగింది కార్యక్రమంలో గొట్టే రవి గారు పాల్గొని, భారత రాజ్యాంగ పీఠిక ప్రతిని చిన్నారులకు మరియు గ్రామస్తులకు అందజేశారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన ఆకాంక్షించారు ఈ వేడుకకు వెంకటపురం గ్రామ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఊరంతా ఏకమై ఈ 'అక్షర విందు'లో పాల్గొనడం వల్ల గ్రామంలో ఐక్యతా భావం వెల్లివిరిసింది.

## ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుంది

**-కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్...**

**కల్వకుర్తి. ఏప్రిల్ 14.మన వార్తా ప్రతినిధి.** కడ్తాల్ మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతూ తల్లోజు రమేష్ చారి (టిల్లు) ఉదయం మరణించారు. విషయంబి.ఆర్.ఎస్.నాయకు ల ద్వారా తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూతల్లోజు రమేష్ చారి మృతి చెందడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది ఆ కుటుంబం జీవనోపాధి సమస్యగా మారడంతో విషయాన్ని స్థానిక నాయకులు తమ దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని అన్నారు. మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నిరుపేదలకు ఆపదలో రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని తమ కుటుంబానికి సహాయం చేసిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ వార్డు సభ్యులు రవి నాయక్. నాయకులు వెంకటేష్.బాబా. తదితరులు పాల్గొన్నారు



## మల్యాల మండల వ్యాప్తంగా మిన్నంటిన అంబేద్కర్ జయంతి వేడుకలు



**మల్యాల, ఏప్రిల్ 14 (మన వార్త):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మల్యాల మండల వ్యాప్తంగా మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. మల్యాల మండల కేంద్రంతో పాటు ముత్యంపేట,రామన్నపేట,తాటిపల్లి,మద్దుట్ల,బలవంతపూర్,గొర్రెగుండం,పోతారం, మ్యాడంపల్లి,సర్వపూర్,ఓబులాపూర్,మానాల,తక్కళ్ళపల్లి వంటి ప్రధాన గ్రామాల్లో దళిత సంఘాలు, యువజన సంఘాలు, అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మరియు మల్యాల పోలీస్ స్టేషన్, అన్ని ప్రభుత్వ కార్యాలయల పాఠాశాలల ఆధ్వర్యంలో వేడుకలు వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద వివిధ సంఘాల నాయకులు అన్ని పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, సామాజిక సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నేడు అన్ని వర్గాలకు సమాన హక్కులు లభిస్తున్నాయని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు వార్డు సభ్యులు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అంగడి బజార్ నుంచి ముత్యంపేట బ్లాక్ చౌరస్తా వద్ద ఉన్న డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా జై భీమ్ నినాదాలతో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఏపీ మంత్రి నారలోకేష్ ను కలిసిన గాడిపల్లి అనూప్



**గజ్వేల్ ఏప్రిల్ 14 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన యువ నాయకుడు సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం యువజన విభాగం అధ్యక్షుడు గాడి పల్లి అనూప్ ఆంధ్రప్రదేశ్ మంగళగిరిలో టిడిపి రాష్ట్ర కార్యాలయంలో ఏపీ మంత్రి టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా గాడి పల్లి అనూప్ మాట్లాడుతూ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కుమారుడు మంత్రి లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని వారు మమ్మల్ని ఆప్యాయంగా పలకరించి గజ్వేల్ రాజకీయాల గురించి ఆరా తీశారని, అన్నారు


## అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆల్వాల్ మల్కాజ్‌గిరి ప్రాంతాల్లో ఘన నివాళులు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



వివిధ ప్రాంతాలలో నివాళులు అర్పించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఏప్రిల్ 14 మన వార్త :** భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆల్వాల్ మరియు మల్కాజ్‌గిరి ప్రాంతాల్లో ఘనంగా నివాళి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పలు ప్రాంతాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారేనని కొనియాడారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్లే నేటి సమాజంలో అనేక మంది ఉన్నత పదవులను అధిరోహించే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలు సమానత్వం, న్యాయం, హక్కుల సాధనకు మార్గదర్శకాలని, ప్రతి ఒక్కరూ వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు."బోధించు, పోరాడు, సమీకరించు" అనే అంబేద్కర్ మార్గాన్ని అనుసరించడం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దళిత వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తున్నామని అన్నారు.మల్కాజ్‌గిరి చరిత్రలో తొలిసారిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రత్యేకంగా కృషి చేసినట్లు గుర్తు చేశారు. దళిత రత్న అవార్డులు అందించేందుకు చర్యలు తీసుకున్నామని, దళిత విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు, ఉపకార వేతనాలు, అలాగే కులాంతర వివాహాలకు 2.50 లక్షల ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు.ఈ జయంతి వేడుకల సందర్భంగా పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడగా, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని భోజనాన్ని స్వీకరించారు. సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి.ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, చింతల శాంతి శ్రీనివాస్, మురుగేష్, ఆకుల నర్సింగరావు, మేకల సునీత, రాము యాదవ్, గున్నల సునీత తదితరులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జీకే హనుమంతరావు, జెపిసి వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, ఢిల్లీ పరమేష్, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, సురేష్, ప్రభాకర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, శివ గౌడ్, కరంచంద్, శ్రీనివాస్, రమేష్, ధర్మేంద్ర యాదవ్, ఉస్మాన్, హేమంత్ పటేల్, వంశీ ముదిరాజ్, శోభా, ఉష శ్రీ తదితరులు హాజరయ్యారు.మొత్తంగా ఆల్వాల్ మల్కాజ్‌గిరి ప్రాంతాల్లో జరిగిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సమానత్వం, న్యాయం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని ఈ కార్యక్రమం స్పష్టంగా తెలియజేసింది.

## జాలిగామలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**గజ్వేల్ ఏప్రిల్ 14 మన వార్త ప్రతినిధి** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తాళ్ళ సునీత ఆంజనేయులు గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. కుల నిర్మూలనకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమురయ్య, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ కమిటీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బి ఆర్ ఎస్ యువ నాయకుడు పరుశరాములు జన్మదిన వేడుకలు



**గజ్వేల్ ఏప్రిల్ 14 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామంలో బి ఆర్ ఎస్ యువ నాయకుడు నారపాక పరుశ రాములు జన్మదినం సందర్భంగా మంగళవారం తీగుల్ లో పరశరాములు అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా బిజెపి ఓబీసీ మోర్చా సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గర్నేపల్లి కృష్ణమూర్తి పరుశ రాములు కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ పరుశ రాములు రాజకీయంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ సెల్ జగదేవపూర్ అధ్యక్షులు పర్వతాలు,శ్రీనివాస్,కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజ్ఞాపూర్ రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**-ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి..**
**-కన్నుల పండుగగా రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం...**



**గజ్వేల్ ఏప్రిల్ 14 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్నప్రసాదం అందజేశారు ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని, రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహంతో అందరూ బాగుండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ గౌడ్ సంఘం కొలిశాల వెంకట్ గౌడ్,నాయకులు నక్క రాములు గౌడ్, నర్సింలు,కుమార్, బబ్బురి రాందాస్ గౌడ్, సురేష్,గడ్డం ప్రసాద్, జలాని యాదగిరి, అశోక్,నరేశ్,శివ,మల్లేశం, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వాడవాడలా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**-డాక్టరేట్ గ్రహీత డాక్టర్ నర్ల సురేష్ ఆధ్వర్యంలో...**
**-మచ్చ బొల్లారం లో సేవా కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి....**




**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఏప్రిల్ 14 మన వార్త :**భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మచ్చ బొల్లారం ప్రాంతంలో వాడవాడలా ఘనంగా ఉత్సవాలు నిర్వహించబడ్డాయి. వివిధ సంఘాలు, సేవా సంస్థలు ముందుకు వచ్చి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా మచ్చ బొల్లారం లోని ఏ.యు.ఎం ఫర్ సేవ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసి భోజనం అందించారు. అలాగే చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసి విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషి అపారమని కొనియాడారు. ఆయన ఆశయాలను సాధించాలంటే విద్యే ప్రధాన ఆయుధమని, పిల్లలు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు.అంబేద్కర్ "సమానత్వం, న్యాయం, హక్కులు" అనే సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకాలని, సమాజంలో మార్పు తీసుకురావాలంటే యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సురేష్, విజయ్, శ్రవణ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక ప్రజలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై సేవా కార్యక్రమాలను అభినందించారు.మొత్తంగా మచ్చ బొల్లారం లో నిర్వహించిన ఈ అంబేద్కర్ జయంతి వేడుకలు సేవా భావాన్ని ప్రతిబింబిస్తూ, విద్యా ప్రాధాన్యతను చాటిచెప్పే విధంగా విజయవంతంగా నిలిచాయి.

## నల్లచేరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్14** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని నల్లచెరువు గోదావరి జలాలతో నిండి అలుగు పారుతుండటంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మంగళవారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లచెరువు నిండిపోవడం వల్ల పట్టణంలోని ప్రధాన మురికి కాలువ పూర్తిగా ప్రక్షాళనకు లోనై , స్వచ్ఛమైన కాలువగా మారుతుందని తెలిపారు. దీనివల్ల పట్టణంలో పరి శుభ్రత పెరుగుతుందని , ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ శు భ సందర్భాన్ని పురస్కరించు కుని చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ విప్ ఆయిలయ్య తెలిపారు.

## కౌకూర్‌లో వరద ముప్పు తీవ్రం-మైనంపల్లి హనుమంతరావు జోక్యంతో బాక్స్ డ్రైనేజీకి ఆదేశాలు



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఏప్రిల్ 14మన వార్త :** మల్కాజ్‌గిరి నియోజకవర్గం లోని కౌకూర్ ప్రాంతంలో లోతట్టు కాలనీలు తీవ్రమైన వరద సమస్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి వర్షాకాలంలో పునరావృతమవుతున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరుతూ కాలనీ సభ్యులు సమూహంగా ముందుకు వచ్చారు.ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు ప్రముఖ నాయకుడు మైనంపల్లి హనుమంతరావుని కలిసి తమ సమస్యలను వివరించారు.మల్లికార్జున నగర్, ప్రశాంత్ విహార్, వెంకుసా ఎస్టేట్స్, సురభి ఎన్‌క్లేవ్, వెంకటేశ్వర కాలనీ, సమల లక్ష్మీ నగర్, సంజయ్ గాంధీ నగర్, కిందీ బస్తీ వంటి పలు కాలనీలు వరదలతో తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని వివరించారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు కాలనీల్లో నిల్వ ఉండటమే కాకుండా, జనప్రియ ఆర్కేడియా మరియు విల్లా ఆర్కిడ్స్ వంటి అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లోకి ప్రవహించి నివాసితులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది.ప్రతి సారి వర్షం కురిసినప్పుడు ఇళ్లలోకి నీరు చేరడం, రహదారులు చెరువుల్లా మారడం, విద్యుత్ మరియు తాగునీటి సమస్యలు తలెత్తడం వంటి ఇబ్బందులను ప్రజలు ఎదుర్కొంటున్నారని కాలనీ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణ చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత విషమించవచ్చని హెచ్చరించారు.ప్రజల వినతిని స్వీకరించిన మైనంపల్లి హనుమంతరావు వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. మల్కాజ్‌గిరి జోన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్ తో ఫోన్‌లో మాట్లాడి కౌకూర్ ప్రాంతంలో సరైన బాక్స్ డ్రైనేజీ నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్యను అత్యవసరంగా పరిగణించి, త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు.ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, కౌకూర్ ప్రాంతంలో వరద సమస్య చాలా కాలంగా కొనసాగుతోందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇకపై ఆలస్యం చేయకుండా అధికారులు వెంటనే పనులు ప్రారంభించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు గౌరీనాథ్, రామనాథం, పాటేకర్, ప్రవీణ్ రెడ్డి, శ్రీధర్, పబ్బా, వేణు, తివారి, ధర్మరావు, డి.పీ. సింగ్, రత్నం,యాదగిరి యాదవ్, రాజగోపాల్,సుబేదార్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,లక్ష్మణ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.మొత్తంగా కౌకూర్ ప్రాంతంలో నెలకొన్న వరద సమస్యపై ప్రజలు ఏకమై పోరాడుతున్న పరిస్థితి స్పష్టమవుతోంది. నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**
**-హజరైన మాజీ మంత్రి ఆలేరు మాజీ ఎమ్మెల్యే మోత్కుపల్లి నర్సింహులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు , వంగపల్లి గ్రామలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు తో కలసి మంగళవారం రోజు ఆవిష్కరించారు. అనంతరం జిల్లా చిన్న కందుకూరు గ్రామంలో సిసి రోడ్డు , వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తో పాటు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మున్సిపల్ అభివృద్ధి



**-మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ...**

**కల్వకుర్తి ఏప్రిల్ 14 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి మున్సిపాలిటీ లోని 22వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిసహకారంతో మంజూరైనా సీ.సీ.రోడ్ పనులను మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో కల్వకుర్తి మున్సిపాలిటీలోని అన్ని వార్డులలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి.వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్,కౌన్సిలర్ లు కొల్లోజు రాజేష్ కుమార్,ఎజాస్,గణేష్, హన్మనాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు గోరటి శ్రీనివాసులు, చిన్న, మహిళా సంఘశీ నాయకురాలు రేహనా, నాయకులు బంగారి, సంతు యాదవ్,శివ, శేఖర్, శివ, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, నవీన్, శివ, బన్నీ తదితరులు ఉన్నారు.

### రాచర్ల గొల్లపల్లి గ్రామంలో 135,వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా సర్పంచ్ కాండ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 14: (మన వార్తా ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కొండా రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నడూ లేని విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నృత్యాలతో జరపడం ప్రజల్లో ఆనందాన్ని ఉత్సాహపరచిందని ఇట్టి కార్యక్రమంలో కార్యక్రమంలో మండల జడ్పిటిసి చీటీ లక్ష్మణరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మరియు శాతవాహన కాల నుండి గ్రామపంచాయతీ వరకు అక్కడినుండి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు, ఊరేగింపుగా మహిళలు చిన్నారులు నృత్యాలతో అత్యంత ఘనంగా డాక్టర్ బి.ఆర్,అంబేద్కర్ గారి 135,వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం అనేది జిల్లాలోని అత్యంత వైభవంగా రాచర్ల గొల్లపెల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా వచ్చి డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొన్నాల మనమ్మ శ్రీనివాస్ రెడ్డి మరియు వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ మాజీ ఉప సర్పంచ్ పెంజర్ల దేవయ్య యాదవ్, బుగ్గ కృష్ణమూర్తి శర్మ, కొండ ఆంజనేయులు గౌడ్, పాటి దేవయ్య, అందే బాలయ్య, అందే చంద్రం, మహమ్మద్ జబ్బర్, గోగుర్ శ్రీనివాస్ రెడ్డి, మర్రి శ్రీనివాసరెడ్డి, అందే శ్యామ్, మారేపు భూశంకర్, మారేపు కిరణ్, వడ్ల రమేష్, మ్యాన రమేష్, నేలపల్లి నరేష్, మహమ్మద్ షాదుల్ సన్నాఫ్ పీర్ మమ్మద్, దాసరి వెంకటేష్, దాసరి గణేష్, పొన్నాల వెంకటరెడ్డి, కొండ సాయి, ముద్ర కోలా సాయి ప్రేమ్, దాసారపు అశోక్, మంగోజీ, హౌసుల రాజయ్య, నేలపల్లి శ్రీనివాస్, కొండ బాలు గౌడ్, దాసరి ప్రసాద్, మరియు వార్డు సభ్యులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి,కి పూలమాలవేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు.

### కెసిఆర్ కప్పు గెలిచిన దుమాల జట్టుకు మొదటి బహుమతి గా 50,000



**ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 14 : (మన వార్తా ప్రతినిధి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కెసిఆర్ క్రికెట్ కప్పు పోటీలలో కెసిఆర్ కప్పు గెలిచిన దుమాల జట్టుకు మొదటి బహుమతిగా రూ .50 వేల నగదును బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మండల అధ్యక్షులు వరుస కృష్ణ హరి, మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణ్ రావు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి తదితరులతో కలిసి క్రీడాకారులకు అందజేశారు.

## ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్....

**-ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య...**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్తా జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14** యావత్తు ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. మంగళ వారం రోజు అంబేద్కర్ విగ్రహానికి ఆయన జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ దేశంలో కొనసాగుతున్న అస్పృశ్యత , అంటరానితనానికి వ్యతిరేకంగా ఆనాడే పోరాటం నడిపిన ఉద్యమ సూర్యుడు అని గుర్తు చేశారు. అంటరాని వారు పాఠశాలలోకి ప్రవేశం లేని నాడే తరగతి గది బయట కూర్చుని విద్య నేర్చుకొని ప్రపంచ దేశాలలో ఉన్నత చదువులు చదివి ప్రపంచంలోనే అతి పెద్ద చదువులు చదివిన అంబేద్కర్ ప్రపంచంలో ఓ గొప్ప మహనీయుడు గా మారారని చెప్పారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు. అంబేద్కర్ జీవితాన్ని ఈ తరం యువత స్ఫూర్తిగా తీసుకొని నిరక్షరాస్యత లేని దేశంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తి చిరస్మరణీయం...

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి...**

**పెబ్బేరు ఏప్రిల్ 14(మన వార్త ప్రతినిధి)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం, ఆయన స్ఫూర్తి చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. మంగళవారం పెబ్బేరు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ విద్యతోనే మనిషి అనుకున్న స్వప్నం నెరవేర్చుకోగలుగుతామన్నారు.ఆయన రాసిన రాజ్యాంగంలో ఎంతోమందికి ఎన్నో ప్రయోజనాలు కలిగాయా అని గుర్తు చేశారు. అంబేద్కర్ గొప్ప మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ సమాజంలో సమానత్వం.రాజ్యాంగ పరిరక్షణ, సమన్యాయం, విద్య ,మహిళా సాధికారత కోసం ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. అంబేద్కర్ అందరివాడని, ఒక సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కాదని గుర్తు చేశారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన శోభాయాత్రలో ఆయన పాల్గొన్నారు. అనంతరం తోమలపల్లి గ్రామంలో యువతకు క్రికెట్ కిట్టు అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పలువురు పాల్గొన్నారు



## ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్....

**-రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్...**

**కల్వకుర్తి ఏప్రిల్ 14 మన వార్తా ప్రతినిధి** యావత్తు ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాంపూర్ సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్ అన్నారు. గ్రామపంచాయతీ ఆవరణలో మరియు బస్టాండ్ మరియు మైసమ్మ గుడి దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనికొనియాడారు. అంటరాని వారుపాఠశాలలోకి ప్రవేశం లేని నాడే తరగతి గది బయట కూర్చుని విద్య నేర్చుకొని ప్రపంచ దేశాలలో ఉన్నత చదువులు చదివి ప్రపంచంలోనే అతి పెద్ద చదువులు చదివినఅంబేద్కర్ ప్రపంచంలో ఓ గొప్ప మహనీయుడు గా మారారని చెప్పారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు. అంబేద్కర్ జీవితాన్ని ఈ తరం యువత స్ఫూర్తిగా తీసుకొని నిరక్షరాస్యత లేని దేశంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజనేయులు. గ్రామ సెక్రెటరీ రమేష్ నాయక్. విలేఖరి మీసాల మహేష్. వార్డు సభ్యులు మధు యాదవ్. రామచంద్రయ్య. జంగయ్య. పెరుమళ్ళ నరేష్. రమేష్. మాజీ వార్డు సభ్యులు శంకర్. ఆంజనేయులు. అనురాధ. యాదయ్య. జానయ్య. తిరుపతయ్య. నరసింహా.తదితరులు పాల్గొన్నారు.

### రాయపోల్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**రాయపోల్ ఏప్రిల్ 14 (మన వార్త):**250 మందికి ఆధునిక వైద్య పరీక్షలు ప్రజలకు ఆరోగ్య అవగాహన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాయపోల్ మండల కేంద్రంలో 41వ కుంజర యాత్రలో భాగంగా ఘనంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని విమలాకర్ ఫౌండేషన్ మరియు కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ సంయుక్తంగా, రాయపోల్ గ్రామపంచాయతీ మరియు సిద్దిపేట జిల్లా అభివృద్ధి మరియు సమన్వయ దిశా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామంలోని సుమారు 250 మంది ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. రక్త పరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్, 2డి ఈకో, గుండె, కిడ్నీ, లివర్ మరియు క్యాన్సర్ సంబంధిత పరీక్షలు నిర్వహించి, సుమారు 20 వేల రూపాయల విలువైన వైద్య పరీక్షలను ఉచితంగా అందించారు.డాక్టర్ విమలాకర్ రెడ్డి నేతత్వంలోని వైద్యుల బృందం ప్రజలకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిస్థితులపై సూచనలు, సలహాలు అందించారు.జిల్లా దిశా కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరింతగా నిర్వహించి పేద ప్రజలకు తోడ్పాటు అందించాలని సూచించారు. అలాగే ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండి, చిన్న సమస్యలు వచ్చినప్పుడే వైద్యులను సంప్రదించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ విమలాకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ జీర్ణకోశ వ్యాధులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన రోగాలను ముందుగానే గుర్తించే పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు అవగాహన కల్పిస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విమలాకర్ ఫౌండేషన్ వైద్య బృందం, టెక్నీషియన్లు, రాయపోల్ గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు, ఉపసర్పంచ్ అనుమంతు రాజు, వార్డు సభ్యులు, జిల్లా దిశా కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుర్రం తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**

**ములుగు ఏప్రిల్ 14 మనవార్త** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాల కృషికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన చూపిన దారిలోనే ప్రజాస్వామ్య భవిష్యత్తు నిర్మాణమైనదని, మహోన్నత వ్యక్తుల ఆశయాలను అమలు చేయడమే, నిజమైన ఘన నివాళి అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద ఉన్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎన్. పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం బస్ స్టాండ్ కూడలి అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ సమావేశ మందిరం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై సభాస్థలి సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల ఘటించి, జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, రాజ్యాంగ నిర్మాణానికి చేసిన కృషి మరువలేనివని, అంబేద్కర్ ఘన కీర్తి ప్రపంచ నలుమూలల వ్యాప్తి చెందడంతో పాటు ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, సామాజిక న్యాయం కోసం చేసిన అసాధారణ కృషి చిరస్మరణీయమైనవని, సమానత్వం, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం అనే రాజ్యాంగ విలువలను ప్రతి పౌరుడూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు.చదువు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో యువత ముందుకు రావాలని, జ్ఞానం లేని పోరాటం దిశ లేని ప్రయాణం వంటిదని అంబేద్కర్ విశ్వసించేవారని వారి బాటలోనే యువత జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు.అంబేద్కర్ ఆలోచనలు, ఆయన చూపిన మార్గం యువతకు శాశ్వత ఆదర్శంగా నిలుస్తున్నాయని, విద్య మాత్రమే సామాజిక మార్పు సాధ్యం చేస్తుందని, అన్ని వర్గాల ప్రజ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివి కొనియాడారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్ మాట్లాడుతూ 135వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయమని మహానుభావుడు చూపించిన మార్గంలోనే కుల, మత వర్ణ వర్గ ప్రాంత భేదాలు లేకుండా అందరూ కలిసి సమాజ అభివృద్ధిలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్పర్సన్ అయేషా బేగం, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ 135వ జయంతి...

**-సర్పంచ్ సంధ్యారాణి ఘన నివాళి...**

**-గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వేడుకలకు ఉపసర్పంచ్,వార్డు సభ్యులు...**

**వాజేడు ఏప్రిల్ 14 మనవార్త** మండలంలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనుముల సంధ్యారాణి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.సర్పంచ్ సంధ్యారాణి మాట్లాడుతూ, "డా. అంబేద్కర్ కృషి వల్లే నేడు గ్రామీణ మహిళలు సైతం సర్పంచ్‌లుగా ఎన్నికై ప్రజాసేవ చేస్తున్నాం.ఆయన ఆశయాలను అనుగుణంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జైని ప్రసన్న,వార్డు సభ్యులు తింగళి ఉషారాణి,బాగుతూ ప్రభాకర్, ఇర్ప సత్యనారాయణ , గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలర్పించి నివాళులర్పించారు.



## అంబేద్కర్ జీవిత చరిత్ర ఆడియో క్యాసెట్ విడుదల




**రాయపోల్ ఏప్రిల్ 14 మన వార్త** భారత రాజ్యాంగ శిల్పి డా. బి. ఆర్. అంబేద్కర్ గొప్పతనాన్ని ప్రతిబింబించే ప్రత్యేక గీతం రాపో మండల కేంద్రంలో ఘనంగా ఆవిష్కరించారు. స్థానికంగా ప్రసిద్ధి చెందిన ఉష్ణగల స్వామి స్వయంగా రచించి, స్వరపరిచి, ఆలపించిన "అవమానాలు ఎన్నో భరించుకొని నీవు" ఈ గీతం ఆడియోను రాయపోల్ ఎస్ఐ మానస, ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పలుపనూరి ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు తప్పెటి సుధాకర్, నిర్మాత సత్తుగారి కిష్టారెడ్డి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో చైతన్యం కలిగించాలనే ఉద్దేశంతో ఈ గీతాన్ని రూపొందించినట్లు తెలిపారు.పాటలో అంబేద్కర్ జీవితం, విద్యపై ఆయన చూపిన ప్రాధాన్యం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషిని ప్రతిబింబించారని తెలిపారు. ఆడియో విడుదల అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నవారు గీతాన్ని ఆస్వాదించి స్వామిని అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు యువతలో అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొంగరి దయాకర్, తుడుం నర్సింగరావు, మహమ్మద్ యూసుఫ్, నిరుడి విజయ్ కుమార్, సొక్కం స్వామి, శ్రీనివాస్, రాంపల్లి సతీష్, జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు




**పెబ్బేరు.ఏప్రిల్14 (మన వార్త ప్రతినిధి)** భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ యువజన సంఘం,హమాలీ సంఘం, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెద్దింటి నందీశ్వర్,హమాలీ సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కావలి బాలస్వామి,మార్కెట్ డైరెక్టర్ పెద్దింటి రామకోటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.... ఈ సందర్భంగా ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్ మాట్లాడుతూ... అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామిక దేశంగా విలసిల్లడానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగ నిర్మాణమే అందుకు కారణమని ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రవి సాగర్, కటికల ఎల్లస్వామీ. కాంగ్రెస్ నాయకులు. తదితరులు పాల్గొన్నారు

## బుద్ధ విహార్ ప్రహరీ గోడ నిర్మించాలని ఎంపీ కి వినతి



**జహీరాబాద్, ఏప్రిల్ 14 (మన వార్త):** బుద్ధ విహార్ కు చుట్టు ప్రహరీ గోడ నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ కు బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యులు వినతి పత్రం ఇచ్చారు. జహీరాబాద్ మండలం బూచనెల్లి గ్రామ శివారులో డాక్టర్ అంబేద్కర్ అభిమానులు, మహాత్మా గౌతమ బుద్ధుని అభిమానులు సారనాథ్ బుద్ధ విహార్ ను నిర్మించారని, గతంలో గౌతమ బుద్ధుని విగ్రహ ప్రతిష్ఠాపనకు తమరు ముఖ్య అతిథిగా వచ్చారని గుర్తు చేశారు. ప్రహరీ గోడ లేకపోవడంతో విహార్ కు వచ్చి కార్యక్రమాలు చేసుకోవడానికి విహార్ అభిమానులు ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. జహీరాబాద్ లో జరిగిన డాక్టర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ని బుద్ధిష్ట్ సొసైటీ సభ్యులు కలిసి, దయచేసి వెంటనే సమస్య పరిష్కరించాలని ఎంపీ కి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**జహీరాబాద్, ఏప్రిల్ 14 (మన వార్త):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను జహీరాబాద్ లో ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ అభిమానులు, సామాజిక కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఎం, ఎంఐఎం రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యోగ సంఘాలు, విద్యావంతులు జహీరాబాద్ పురపాలక సంఘం కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక నియోజక వర్గ గ్రామాలలో అంబేద్కర్ అభిమానులు కుటుంబాలతో కలిసి జయంతి ఉత్సవాలను జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. సమతా సైనిక్ దళ్ టీమ్ కవాతును నిర్వహించి ప్రజల్ని ఆకట్టుకున్నారు. భీమ్ ఆర్మీ రాష్ట్ర నాయకులు సిద్ధు రావణ్ తన అనుచరులతో వచ్చి డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ జయంతి సభలో నాయకులు పాల్గొని బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు...



**నార్సింగి ఏప్రిల్ 14 మన వార్త ప్రతినిధి** అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జంగర్ల మురళి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, అంబేద్కర్ విగ్రహానికి అధ్యక్షుడు మురళి పూలమాలవేసి, జెండా ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ సంతోష గుండ స్వామి యాదవ్ వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమత వివక్ష లేకుండా శేరిపల్లి గ్రామంలో అందరూ అన్నదమ్ముల కలిసి ఉంటున్నామని వారు కొనియాడారు ఎప్పుడు కూడా కులమత బేధాలు రాకుండా అందరూ కలిసిమెలిసి ఉన్నామని తెలిపారు, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల అంటరానితనం నిర్మూలన బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన చేకూరాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జంగర్ల మురళి, వార్డు సభ్యులు అరుణ్ యాదవ్ నవీన్ కుమార్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు కందరి చిన్నబాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీరామ్ భరత్, మాజీ సర్పంచ్ లు తాళ్ల కృష్ణ గౌడ్, చెప్యాల మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ బాలాజీ, గ్రామస్తులు లక్ష్మి నర్సింలు, సంధిగారి చెంద్రంగౌడ్, బోయిని రమేష్, స్వామి గౌడ్, నాగరాజు, వెంకటేశం, బాను ప్రసాద్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్

**-మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత...**

**మధిర, ఏప్రిల్ 14 ( మన వార్త):** దేశం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పిలుపునిచ్చారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని మధిర మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుజాత మాట్లాడుతూ,అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు వివక్షకు గురవుతున్న కాలంలో, సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఆయన అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు. చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొని,ఉన్నత విద్యను అభ్యసించి,దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని అన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వార్డు కౌన్సిలర్లు రమణ నాయక్,కోటేశ్వరరావు, రేవతి, మాధురి,నాగలక్ష్మి, రసీదున్, రాజేశ్వరి,వినయ్ కుమార్, విజయ కుమారి,నాగార్జున, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దేశ నిర్మాణ కర్త అంబేద్కర్..



**జమ్మికుంట, ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించగా స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంగళవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ కమిషనర్ మహమ్మద్ మున్సిపల్ కౌన్సిలర్లు రాజకీయ పార్టీల నాయకులు మోత్కులగూడెం చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఈ దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తీ గురించి ఆలోచన చేసిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను నిరంతరం కొనసాగిద్దామని వారు అన్నారు. బహుభాషా కోవిదుడు, బహుభాషా ప్రవీణుడు, భారతరత్న పొందుపర్చిన రాజ్యాంగంలో పొందుపరిచిన అన్ని హక్కులను సద్వినియోగం చేసుకుంటూ రాజ్యాంగాన్ని పరీ రక్షిద్దామని వారు అన్నారు. ఆర్టికల్ 13, 14, 19, 20 మహిళల, దళితుల, కార్మికుల హక్కులను ఆయన రచించి ఉన్నారన్నారు. అన్ని కులాల వారికి, అన్ని మతాల వారికి సమానత్వం కల్పించాలి రాజ్యాంగం రచించాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ ఏడి జావిద్, ఏ ఈ వికాస్ డిపిబిఓ దీపిక జేఏవో రాజశేఖర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ సదానందం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శ్రీనివాస్, ఆర్ ఐ,రెవెన్యూ సిబ్బంది,దళిత సంఘ నాయకులు అన్ని పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్ పర్సన్ స్వప్నా సదానందం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## సిరిసేడు పంచాయతీకి అంబేడ్కర్ పేరు పెట్టాలి..




**ఇల్లందకుంట, ఏప్రిల్14 ( మన వార్త ప్రతినిధి ):** ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామ పంచాయతీ కార్యాలయానికి 'డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గ్రామ సచివాలయం'గా పేరు మార్చాలని కోరుతూ గ్రామ పాలకవర్గానికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. సిరిసేడు గ్రామ 1వ వార్డు సభ్యుడు కోడం మహిపాల్ ఈ మేరకు సర్పంచ్ రేనుకుంట్ల శ్యామల - కుమార్, ఉప సర్పంచ్ నాగపూరి వంశీ, కార్యదర్శి శ్రీనివాస్ కి వినతి పత్రం సమర్పించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చేసిన విశిష్ట సేవలను గుర్తిస్తూ, ఆయన గౌరవార్థం భవిష్యత్ తరాలకు మరింత చేరువ అయ్యేందుకు ఈ నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పాలకమండలి తీర్మాణం అనంతరం నిర్ణయం తీసుకోనున్నట్లు హామీ ఇచ్చారని మహిపాల్ తెలిపారు.

## అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు..



**కరీంనగర్,ఏప్రిల్ 14(మన వార్త ప్రతినిధి):** భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , బీసీ యువజన సంఘం అధ్యక్షులు మాదాసు సంజీవ్, జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్ తో కలిసి కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగమును తయారు చేయడంలో కీలక పాత్ర పోషించిన రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ వారు చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని మరియు అంటరానితనంతో కులవివక్షకు గురైె కూడా ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే అత్యున్నత స్థాయికి ఎదిగిన అంబేద్కర్ ఆదర్శప్రాయులు. ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా మన దేశం నిలుస్తోంది అంటే దానికి కారణం ఆయన మనకు ఇచ్చిన రాజ్యాంగం. సమాన అవకాశాలు, హక్కులు అందించి, ప్రతి పౌరుడికి రాజ్యాంగ రక్షణ కల్పించారని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం కావాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, బాధ్యత కలిగిన పౌరుడిగా ఉండడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## శాయంపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..




**జమ్మికుంట, ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండలం శాయంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మడికొండ సురేందర్ రావు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్, గ్రామ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు. సర్పంచ్ మడికొండ సురేందర్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన మహానుభావుల్లో ఒకరని కొనియాడారు. సమాజంలో అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ఆయన చేసిన కృషి అపారమని, అణగారిన వర్గాల అభ్యున్నతికి చూపిన మార్గం నేటికీ ఆదర్శప్రాయమని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.

## జాతీయ, రాష్ట్రస్థాయి అవార్డులు 'ప్రసంగి' విద్యార్థులవే..

**-జమ్మికుంట ఖ్యాతి నిలబెడుతున్న డ్యాన్స్ స్టూడియో, ఫిట్‌నెస్ సెంటర్...**

**జమ్మికుంట, ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి):** వేదిక ఏదైనా అక్కడ జమ్మికుంట ఖ్యాతిని నిలబెట్టే దిశగా ప్రసంగి డ్యాన్స్ స్టూడియోను డ్యాన్స్ మాస్టర్స్, డైరెక్టర్ తీర్చిదిద్దుతుండటంతో సదరు స్టూడియో విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు సాధిస్తున్నారు. దీంతో జమ్మికుంట పట్టణవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జమ్మికుంట ఖ్యాతి నిలబెట్టే దిశగా అడుగులు వేస్తున్నారని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జమ్మికుంట పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్ స్టూడియోలో ఈ నెల 20 నుంచి సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు డ్యాన్స్ స్టూడియో డైరెక్టర్ ఎన్.శ్రీలత తెలిపారు. ఆసక్తి గల వారు సదరు స్టూడియోలో లేదా 9573551643,9573831643 నంబర్లలో సంప్రదించొచ్చని పేర్కొన్నారు. ఉన్నత విద్యావంతుడు అయిన ప్రసంగి సారథ్యంలో స్టూడియో మరింత ముందుకు సాగుతున్నదని, ప్రసంగి డ్యాన్స్ స్టూడియోలో జాయిన్ అయిన ప్రతీ ఒక్కరినీ డ్యాన్స్ మాస్టర్లు మానిటర్ చేస్తూ, టీమ్ పరంగానే కాక విడివిడిగా ప్రతీ ఒక్కరు ఎక్సెల్ అయ్యేలా శ్రద్ధ కనబరుస్తున్నారని విద్యార్థులు చెబుతున్నారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నింపడమే తన లక్ష్యమని ప్రసంగి డ్యాన్స్ స్టూడియో సారథి ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ ప్రసంగి వెల్లడించారు. జమ్మికుంట పట్టణ, మండల పరిసర ప్రాంతాల్లోని కళాకారులను ప్రోత్సహించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని కళాకారులు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు కరీంనగర్, వరంగల్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తున్నదని,అలా కాకుండా వారికి సమీపంలోని జమ్మికుంటలో ఉంటూ,వారిని ప్రోత్సహిస్తూ వారిలో ధైర్యం, ఆత్మ విశ్వాసాన్ని నింపుతూ వారిని వారి లక్ష్యం వైపు ముందుకు నడిపించడమే తన కర్తవ్యమని తెలిపారు. విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో 'ఆత్మహత్య' అనే ఆలోచన రాకుండా వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు ప్రయత్నిస్తానని ప్రసంగి వెల్లడించారు.

# రియల్ హీరో శివ కార్తికేయన్...



**చెన్నై,** కోలీవుడ్ స్టార్ హీరో  శివ కార్తికేయన్ మరోసారి తన మంచి మనసుతో వార్తల్లో నిలిచాడు. సాధారణంగా తాను చేసిన సహాయాలను ఎక్కడా ప్రచారం చేసుకోని ఆయన, అవసరంలో ఉన్నవారికి నిశ్శబ్దంగా అండగా నిలుస్తూ ఉంటాడు. తాజాగా బయటకు వచ్చిన ఒక సంఘటన ఆయన వ్యక్తిత్వాన్ని మరింత వెలుగులోకి తీసుకొచ్చింది.తెలుగులో కూడా మంచి అభిమాన వర్గాన్ని సంపాదించుకున్న శివ కార్తికేయన్, తన కష్టపడి ఎదిగిన ప్రయాణంతో పాటు సామాజిక బాధ్యతను కూడా మరిచిపోకుండా ముందుకు సాగుతున్నాడు. అవసరంలో ఉన్నవారికి తన వంతు సహాయం చేయడం ఆయనకు అలవాటుగా మారింది. ఇటీవల నటుడు  ప్రేమ్ కుమార్ ఒక ఇంటర్వ్యూలో శివ కార్తికేయన్ చేసిన సహాయం గురించి వెల్లడించడం సంచలనంగా మారింది.ఇద్దరూ కలిసి ఒక సినిమాలో పనిచేసిన సమయంలో జరిగిన ఈ సంఘటనను ప్రేమ్ కుమార్ గుర్తు చేసుకున్నాడు. షూటింగ్ సమయంలో తన కుమారుడిని ఉన్నత చదువుల కోసం విదేశాలకు పంపాలని అనుకున్నప్పటికీ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా అది సాధ్యం కాలేదని తెలిపారు. ఇల్లు తాకట్టు పెట్టాలని భావించినా, అప్పటికే ఈఎంఐలు ఉండటంతో బ్యాంకులు రుణం ఇవ్వడానికి నిరాకరించాయని చెప్పారు.ఈ విషయాన్ని శివ కార్తికేయన్‌కు తెలియజేయగా, వెంటనే స్పందించిన ఆయన తన పేరుపై పూచీకత్తుగా నిలిచి బ్యాంకు ద్వారా దాదాపు యాభై లక్షల రూపాయల రుణం అందేలా సహాయం చేశారని ప్రేమ్ కుమార్ వెల్లడించాడు. ఈ సహాయం వల్ల తన కుమారుడు విదేశాల్లో చదువు పూర్తి చేసి, ప్రస్తుతం మంచి స్థాయిలో సంపాదిస్తున్నాడని ఆయన చెప్పారు.తనతో పెద్దగా పరిచయం లేకపోయినా, తన పరిస్థితిని అర్థం చేసుకుని ఇంత పెద్ద సాయం చేసినందుకు శివ కార్తికేయన్ నిజంగా గొప్ప మనసున్న వ్యక్తి అని ప్రేమ్ కుమార్ ప్రశంసించాడు. ఈ విషయానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. దీనిని చూసిన అభిమానులు శివ కార్తికేయన్‌ను 'నిజమైన హీరో'గా కొనియాడుతున్నారు.సినిమాల్లో విజయాలతో పాటు, మనసు మంచితనంతో కూడా ప్రత్యేక గుర్తింపు పొందుతున్న శివ కార్తికేయన్ ప్రస్తుతం నటుడిగానే కాకుండా నిర్మాతగా కూడా బిజీగా ఉన్నాడు. తాజాగా ఆయన నిర్మించిన చిత్రం విజయవంతం కావడంతో పాటు, కొత్త ప్రాజెక్టులతో ముందుకు సాగుతున్నాడు. మొత్తంగా ఆయన చూపిస్తున్న ఈ మానవత్వం అభిమానుల్లో మరింత గౌరవాన్ని పెంచుతోంది.

# రూ.82 కోట్ల ప్రైజ్ మనీతో మహిళల టీ20 ప్రపంచకప్..





**లండన్,** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 2026 మహిళల టీ20 ప్రపంచకప్‌కు సంబంధించి భారీ ప్రకటన చేసింది. ఈసారి టోర్నమెంట్ కోసం రికార్డు స్థాయిలో రూ.82 కోట్ల ప్రైజ్ మనీని ప్రకటించింది. 12 జట్లతో జరగనున్న ఈ టోర్నమెంట్ జూన్ 12 నుంచి జూలై 5 వరకు ఇంగ్లాండ్లో నిర్వహించనున్నారు.ఈసారి టోర్నమెంట్ మరింత విస్తృతంగా నిర్వహించబడుతోంది. గత ఎడిషన్‌తో పోలిస్తే జట్ల సంఖ్య 10 నుంచి 12కు పెరగడం విశేషం. మొత్తం మ్యాచ్‌లు ఏడు వేదికలలో జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ చారిత్రాత్మక లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్లో జరగనుంది.ప్రైజ్ మనీ వివరాలు:విజేత జట్టుకు సుమారు రూ.21.8 కోట్లు  అందజేయనున్నారు. రన్నరప్ జట్టుకు సుమారు రూ.10 కోట్లు లభిస్తాయి. సెమీ ఫైనల్లో ఓడిన జట్లకు ఒక్కోటి రూ.6.29 కోట్లు అందుతుంది. గ్రూప్ దశలో ప్రతి విజయానికి ప్రత్యేక బహుమతి కూడా ఇవ్వనున్నారు. ముఖ్యంగా ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే ప్రతి జట్టుకు కనీసం రూ.2.06 కోట్లు లభిస్తాయని ఐసీసీ స్పష్టం చేసింది.గ్రూప్‌ల విభజన ఇలా:గ్రూప్–ఏలో భారత్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్, నెదర్లాండ్స్ ఉన్నాయి.గ్రూప్–బీలో ఇంగ్లాండ్, శ్రీలంక, న్యూజిలాండ్, స్కాట్లాండ్, వెస్టిండీస్, ఐర్లాండ్ జట్లు పోటీ పడనున్నాయి.భారత్–పాకిస్తాన్ పోరు ఎప్పుడు?ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్–పాకిస్తాన్ మ్యాచ్ జూన్ 14న జరగనుంది. ఈ హై వోల్టేజ్ మ్యాచ్ బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ స్టేడియంలో నిర్వహించనున్నారు.మొత్తంగా చూస్తేడ ఈసారి మహిళల టీ20 ప్రపంచకప్ భారీ ప్రైజ్ మనీ, పెరిగిన జట్ల సంఖ్య, ఉత్కంఠభరితమైన షెడ్యూల్‌తో క్రికెట్ అభిమానులకు మరింత థ్రిల్ ఇవ్వబోతోంది.

# వరుణ్ త్రిభుజ ప్రేమకథ...




**ముంబై,** బాలీవుడ్ నటుడు  వరుణ్ ధావన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా ప్రేమకథా చిత్రం 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' నుంచి ఫస్ట్ లుక్ విడుదలైంది. ఈ చిత్రంలో  మృణాల్ ఠాకూర్,  పూజా హెగ్డే కథానాయికలుగా నటిస్తుండటం విశేషం.విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే ఇది త్రిభుజ ప్రేమకథగా రూపొందుతున్నట్టు స్పష్టమవుతోంది. వరుణ్ ధావన్ ఇద్దరు కథానాయికల మధ్య సాగే ప్రేమకథ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. యూత్‌ను ఆకట్టుకునే రొమాంటిక్, వినోదాత్మక అంశాలతో సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది.ఈ చిత్రానికి ప్రముఖ దర్శకుడు  డేవిడ్ ధావన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న 46వ చిత్రమిదే కావడం విశేషం. తన కుమారుడు వరుణ్ ధావన్‌తో కలిసి మరోసారి వినోదాన్ని పంచేందుకు సిద్ధమయ్యారు.ప్రముఖ నిర్మాణ సంస్థల సహకారంతో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రేమ, వినోదం, కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో రూపొందుతున్న ఈ సినిమా మే 22న ప్రేక్షకుల ముందుకు రానుంది.మొత్తానికి స్టార్ కాస్టింగ్, అనుభవజ్ఞుడైన దర్శకుడు, ఆకట్టుకునే కథ కలిసి ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలను నెలకొల్పుతున్నాయి. ఫస్ట్ లుక్‌తోనే ఆసక్తి పెంచిన ఈ సినిమా విడుదల తర్వాత ఎలా అలరిస్తుందో చూడాలి.

# ఐపీఎల్‌లో ఊహించని మలుపులు..




**– యువ ఆటగాళ్ల దూకుడు సెన్సేషన్!**

**హైదరాబాద్,** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ ఈసారి పూర్తిగా భిన్నంగా సాగుతోంది. ప్రతి మ్యాచ్ ఒక కొత్త మలుపుతో ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తోంది. ఒక్కో రోజు ఒక్కో జట్టు పైచేయి సాధిస్తూ పాయింట్ల పట్టికను కుదిపేస్తోంది. ముఖ్యంగా యువ ఆటగాళ్ల దూకుడు ఈ సీజన్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది.ఇటీవల జరిగిన మ్యాచ్‌లను పరిశీలిస్తే, పెద్ద జట్లు కూడా ఆశ్చర్యకరంగా తడబడుతున్నాయి. బ్యాటింగ్‌లో బలంగా ఉన్నట్లు భావించిన జట్లు తక్కువ స్కోర్లకే పరిమితం అవుతుండగా, యువ బౌలర్లు మ్యాచ్‌లను తారుమారు చేస్తున్నారు. 160 నుంచి 170 పరుగుల మధ్య స్కోర్లు కూడా సులభంగా కాపాడుతున్న సందర్భాలు కనిపిస్తున్నాయి.ప్రత్యేకంగా హైదరాబాద్ జట్టు ప్రదర్శన ఇటీవల చర్చనీయాంశమైంది. ప్రత్యర్థి జట్లను తక్కువ స్కోర్లకే కట్టడి చేస్తూ సులభ విజయాలు సాధిస్తోంది. కొత్త బౌలర్లు చూపిస్తున్న ఆత్మవిశ్వాసం జట్టుకు అదనపు బలం అందిస్తోంది. ఇదే సమయంలో గుజరాత్ జట్టు కూడా బౌలింగ్ బలంతోనే విజయాలను అందుకుంటూ ముందుకు సాగుతోంది.ఈ సీజన్‌లో మరో విశేషం □ మ్యాచ్‌లు చివరి ఓవర్ల వరకు ఉత్కంఠగా సాగడం. చాలా మ్యాచ్‌లు చివరి రెండు నుంచి మూడు ఓవర్లలోనే ఫలితం తేలుతుండటంతో ప్రేక్షకులకు అసలు ఉత్సాహం రెట్టింపవుతోంది.పాయింట్ల పట్టికలో కూడా తీవ్ర పోటీ నెలకొంది. వరుసగా రెండు విజయాలు సాధించిన జట్టు ఒక్కసారిగా అగ్రస్థానానికి చేరుతుండగా, ఒక ఓటమితోనే మళ్లీ దిగజారుతోంది. ఇది ఈసారి పోటీ ఎంత కఠినంగా ఉందో స్పష్టంగా చూపిస్తోంది.మొత్తానికి చూస్తే, ఈ సీజన్‌లో అనుభవం ఒక్కటే సరిపోవడం లేదు. ఫామ్‌లో ఉన్నవారే మ్యాచ్‌లను గెలిపిస్తున్నారు. యువ ఆటగాళ్లు తమ ప్రతిభతో మ్యాచ్‌ల దిశను మార్చేస్తూ సీజన్‌ను మరింత ఆసక్తికరంగా మార్చుతున్నారు.ఇక ముందున్న మ్యాచ్‌లు మరింత ఉత్కంఠభరితంగా మారడం ఖాయం. ప్రేక్షకులకు పండుగలా మారిన ఈ ఐపీఎల్డ జట్లకు మాత్రం గట్టి పరీక్షగా నిలుస్తోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, Mahabubabad,, TELANGANA-506101.
Published at Jammikunta, **KARIMNAGAR-TELANGANA**. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## కన్నుల పండువగా హనుమత్ సువర్చల కళ్యాణ మహోత్సవం..



**జమ్మికుంట, ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి):**భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా సత్యసాయి మందిరంలో శ్రీ సనాతన భాగవత భక్త సమాజం వారిచే 395 వ దేవతామూర్తుల మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం హనుమత్ సువర్చల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో హనుమత్ సువర్చల కళ్యాణాన్ని వీక్షించి దేవతమూర్తులను దర్శించుకోవడం తరించారు. తదనంతరం వేద బ్రాహ్మణోత్తముల చేత ఆశీర్వచనం మరియు తీర్థ ప్రసాదలు అందించారు. మూడు రోజులు భక్తులకు వసతి సౌకర్యం కల్పించినట్లు మధ్యాహ్నం అన్నప్రసాదాన్ని అందించినట్టు సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ మాట్లాడుతూ లోకకళ్యాణార్థం నిర్వహించిన మూడు రోజుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాల ప్రతిఫలం ప్రతి ఒక్కరి కి అందాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల వివిధ జిల్లాల అధ్యక్షులు, సమితి యువ సమన్వయకర్త సాయి మాధురి, సాయి సత్య శ్రీ సాయి నిత్య శ్రీ తదితర భక్తులు, సాయి సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## సిరిసేడు లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..




**ఇల్లందకుంట,ఏప్రిల్ 14( మన వార్త ప్రతినిధి):**ఇల్లందకుంట మండలం సిరిసేడు బస్టాండ్ కూడలిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు సర్పంచ్ రేణుకుంట్ల శ్యామల – కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామల –కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి సమాన హక్కులు కల్పించిన మహానుభావుడని, ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి రక్షణగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధించేందుకు అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరి వాడు.. కాదు అందరివాడు...

**–గాంధారి అశోక్ సిఐటియు అధ్యక్షులు పోచారం...**

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఏప్రిల్ 14, మనవార్త.**మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ ఎనిమిదవ వార్డు రాజీవ్ గృహకల్పలో పోచారం సిఐటియు అధ్యక్షులు గాంధారి అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఉదయం ఆర్ జి కె కాలనీ జిహెచ్ఎంసి కార్మికులతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధారి అశోక్ మాట్లాడుతూ



మహానుభావులలో ఒకరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన రాజ్యాంగ నిర్మాతనే కాదు సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప సామాజిక సంస్కర్త అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. నేడు మనం అనుభవిస్తున్న హక్కులు అన్నీ కూడా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే సాధ్యమయ్యాయని అన్నారు. ఈరోజు భారతదేశ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఎదగడానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి కారణం సమాజంలో మార్పు కోసం అణగారిన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన విశ్వ మానవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మా సిఐటియు పక్షాన జిహెచ్ఎంసి కార్మికుల పక్షాన ఆయనకు మనస్ఫూర్తిగా జోహార్లు అర్పిస్తూ యువత ఆయన చూపిన మార్గంలో నడిచి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పోచారం సర్కిల్ సిఐటియు అధ్యక్షులు గాంధారి అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఆర్ కళావతి ఎస్ శాంత, జీ శ్రావణి, సిహెచ్ ఎల్లమ్మ, ఐలమ్మ, మౌనిక, జి కిరణ్, సిహెచ్ లింగస్వామి, ఎస్ నరసింహ, యు శివ, జమ్మన్న, శివా, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ నూతన పరిపాలన భవనంకు అంబేద్కర్ పూలే పేరు పెట్టాలి

**–ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి...**

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఏప్రిల్ 14, మనవార్త.**ఉస్మానియా యూనివర్సిటీలో నూతనంగా



నిర్మించిన పరిపాలన భవనానికి అంబేద్కర్ పూలే పేరుపెట్టాలని, అదేవిధంగా వారి పేరు మీద ఫెలోషిప్లను కూడా అందజేయాలని ఓయూ జేఏసీ చైర్మన్, పీహెచ్డీ స్కాలర్ కొత్తపల్లి తిరుపతి కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిబిఎస్ఏ అధ్యక్షులు నలగంటి శరత్, బహుజన విద్యార్థి సంఘాల అధ్యక్షులు వేల్పుల సంజయ్, టిఎస్ఎఫ్ అధ్యక్షులు జంపాల రాజేష్ పాల్గొని ఈ మేరకు ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో 135 వ అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద కేక్ కట్ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ 100 కోట్ల రూపాయలతో ట్యాంక్ బండ్ వద్ద ప్రభుత్వం నిర్మించబోయే జగ్జీవన్ రామ్, అంబేద్కర్ నాలెడ్జ్ పార్క్ ను విద్యార్థులుగా స్వాగతిస్తున్నామని, ఈ నాలెడ్జ్ సెంటర్ ను నిర్మించడానికి పూనుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగే విధంగా అందరూ కృషి చేయాలని కోరారు. పొలిటికల్ జేఏసీ నరసింహ, డిబిఎస్ ఏ నాయకులు జంగిలి దర్శన్, మధు, ఓ యూ జెఏసి మరియు ఎన్ టీవీఎస్ ప్రెసిడెంట్ చరణ్, ఓయూ జేఏసీ అధికార ప్రతినిధి దరువు రమేష్, ఓయూ జేఏసీ నాయకులు రాజేందర్, ప్రవీణ్,సంజీవ్, అరుణ్,కరుణాకర్, ఉదయ్, జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ 135వ జయంతి కార్యక్రమాల్లో ఇర్షాద్ ఖాన్



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఏప్రిల్ 14, మనవార్త.**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) బీరప్పగడ్డ డివిజన్లోని ఎస్బిహెచ్ బ్యాంక్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు ఇర్షాద్ ఖాన్ కి భారత రాజ్యాంగ గ్రంథాన్ని బహుమతిగా అందజేశారు. అలాగే, జై భీమ్ మేధావుల యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) పాల్గొని, డాక్టర్ అంబేద్కర్ గారి ఆలోచనలు, సమానత్వం, సామాజిక న్యాయం పై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సందీప్ భూటాన్, అంజయ్య, శ్రీరామ్, శ్రావణ్ తదితర ప్రముఖులు మరియు అనేక మంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ, "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి, సమానత్వం మరియు సామాజిక న్యాయం సాధనకు కృషి చేయాలి"అని పేర్కొన్నారు.

## గొల్లపల్లి బస్టాండ్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం...



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 14:(మన వార్తా ప్రతినిధి)** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి బస్టాండ్ ఆవరణలోని లయన్స్ క్లబ్ ఆఫ్ కోట సతీష్,ప్రతి సంవత్సరం వేసవికాలంలో గొల్లపల్లి బస్టాండ్ లో తన తాతగారైన కోట మల్లయ్య, జ్ఞాపకార్థం చలివేంద్రం ని ఏర్పాటు చేయడం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గొల్లపల్లి బస్టాండ్ ఆవరణలోని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి అంబేద్కర్ జయంతి సందర్భంగా మజ్జిగ పోయడం అదేవిధంగా పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో, కోట రాజేశం గారి చేతుల మీదగా ఇట్టి చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగినది . ఈ చలివేంద్రంలో ప్రతి మంగళవారం చల్ల పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కొలనూరి శంకర్, ట్రెజరర్ రావుల ముత్యం రెడ్డి, జోన్ చైర్మన్ లయన్ కోట సతీష్, ఇతర లయన్స్ క్లబ్ బాధ్యులు నంది కిషన్, ముత్యాల శ్రీనివాసరెడ్డి, పయ్యావుల రామచంద్రం, మా రేపు సత్య చారి,సద్ది లక్ష్మారెడ్డి, గొర్రె మల్లేష్, పాటి దేవయ్య, మద్దివేని లక్ష్మణ్, కొండ ఆంజనేయులు, చీటీ లక్ష్మణరావు, గుర్రాల రాజు రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడు ఇట్టి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు లయన్స్ క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన ఆస్పత్రి సిబ్బంది..



**–మృతుడి కుటుంబానికి 25వేల ఆర్థిక సాయం...**

**ఇల్లందకుంట, ఏప్రిల్ 14 ( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ ఏరియా ఆస్పత్రిలో సెక్యూరిటీగా పనిచేస్తున్న ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన ముప్పు నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆస్పత్రి సిబ్బంది తమవంతు సహాయంగా రూ.25,000లను నరేష్ భార్యకు మంగళవారం సిరిసేడు గ్రామంలో అందజేశారు. ఈ సందర్భంగా మృతిని ఫోటో కి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి. స్వాతి, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ నారాయణరెడ్డి, ఆర్ఎంఓ ప్రసాద్, ఫార్మసిస్ట్ భాస్కర్, స్వరూప, భారతి, ఎస్తేరా తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమాజ సంఘటితమే దేశ అభ్యున్నతికి మార్గం...



**ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 14 : (మన వార్తా ప్రతినిధి)**హిందూ సమాజాన్ని సంఘటితంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని కామారెడ్డి విరాట్ హిందూ పరివార్ అధ్యక్షులు డాక్టర్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా అధ్యక్షులు గాజుల రవీందర్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లోని హేమాద్రి ఫంక్షన్ హాలులో మంగళవారం విరాట్ హిందూ సమ్మేళన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మొదట శ్రీ విష్ణుసహస్రనామాలు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం గావించారు, సమాజసేవ, ఐక్యత, సహాయక భావన వంటి అంశాలను ప్రధానంగా ఉంచుకుని రాష్ట్రీయ స్వయం సేవక సంఘం చేపడుతున్న కార్యక్ర మాలపై వివరించారు. సమాజంలోని ఆర్థిక, విద్యా, వైద్య, వంటి పలురంగాల్లో సేవలను అందిస్తూ ఆర్ఎస్ఎస్ నిరంతర కృషి చేస్తోందని పేర్కొన్నారు. స్వార్థా న్ని వదిలి ధర్మం, సమాజ రక్షణ కోసం పనిచేయడం ప్రతీ హిందువు ధర్మమని చెప్పారు. దేశంలో కొన్ని ప్రాంతాల్లో హిందువులపై హింసాత్మక చర్యలు జరుగుతున్నాయని, హిందువు లను విడదీసే ప్రయత్నాలు, మత మార్పిడి చర్యలు, యువ తను వ్యసనాలకు దారి తీసే కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలు, విద్యాసంస్థల్లో హిందూ సంస్కృతిని దూరం చేసేందేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఎదు ర్కొనేందుకు సమాజం ఏకమై పనిచేయాలని పిలుపు నిచ్చారు. హిందువుల జనాభా తగ్గుతున్న నేపథ్యంలో సమాజ రక్షణ కోసం భవిష్యత్ తరాలను బలపరిచే దిశగా ప్రతీ కుటుంబం బాధ్యత వహించాలని సూ చించారు. ధర్మానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచా రాన్ని ఖండించాలని సమాజ బలోపేతం కోసం అందరు కలిసి ముందుకు రావాలన్నారు. విరాట్ హిందూ సమ్మేళనం కోసం ప్రజలు పెద్దఎత్తున పాల్గొని సంఘటిత శక్తిని ప్రదర్శించాలని కోరారు. వచ్చే 25 సంవత్సరాల్లో భారత్‌ను విశ్వగురు స్థానంలో నిలపడం లక్ష్యంగా సంఘం పని చేస్తోందని, ప్రతి గ్రామంలో ఒక గంట అయిన శాఖ కార్యకలాపాలకు సమయాన్ని కేటాయించాలని వారు సూచించారు, వేదికపై మహిళా వాక్త కొండ వాణి నర్సయ్య సర్పంచ్ లు ఇల్లందుల గీతాంజలి రెడ్డి,కొండ రమేష్ గౌడ్ ,నాగెల్లి వెంకటరెడ్డి అందె సుభాష్,కళ్ళూరి బాపురెడ్డి ఆర్ ఎస్ ఎస్ , బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిన బంగారం ధరలు




**హైదరాబాద్,** పసిడి కొనుగోలుదారులకు స్వల్ప ఊరట లభించింది. ఇటీవల అంతర్జాతీయ పరిణామాల కారణంగా పెరిగిన బంగారం ధరలు ఇప్పుడు తగ్గుముఖం పట్టాయి. యుద్ధ అనిశ్చితి, ముఖ్యంగా ఇరాన్–అమెరికా మధ్య ఉద్రిక్త పరిస్థితులు, హోర్ముజ్ జలసంధి పరిసరాల్లో ఉద్రిక్తతలు మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయి. దేశీయ మార్కెట్లో హైదరాబాద్‌లో బంగారం ధరలు తగ్గాయి. 22 క్యారెట్ల బంగారం తులానికి రూ.350 తగ్గి ప్రస్తుతం రూ.1,39,750 వద్ద కొనసాగుతోంది. అలాగే 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.380 తగ్గి రూ.1,52,460 వద్ద ట్రేడవుతోంది. ఈ తగ్గుదలతో బంగారం కొనాలనుకునే వారికి కొంత ఉపశమనం లభించింది. వెండి ధర కూడా తగ్గుముఖం పట్టింది. హైదరాబాద్ మార్కెట్లో ఒక్కరోజులోనే కిలో వెండి ధర రూ.5,000 తగ్గి ప్రస్తుతం రూ.2.60 లక్షల వద్ద కొనసాగుతోంది. బంగారంతో పాటు వెండిలో కూడా ఇదే ధోరణి కనిపించడం గమనార్హం. అంతర్జాతీయ మార్కెట్లో కూడా ధరల్లో మార్పులు కనిపిస్తున్నాయి. స్పాట్ బంగారం ధర ఔన్సుకు సుమారు 4,760 డాలర్ల వద్ద ఉండగా, వెండి ధర ఔన్సుకు సుమారు 76 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ కూడా కీలక పాత్ర పోషిస్తోంది. మార్కెట్ నిపుణుల అంచనాల ప్రకారం, ప్రస్తుత పరిస్థితుల్లో ధరలు తాత్కాలికంగా తగ్గినా, అంతర్జాతీయ ఉద్రిక్తతలు కొనసాగితే మళ్లీ పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. అందువల్ల కొనుగోలుదారులు మార్కెట్ ధోరణిని గమనిస్తూ నిర్ణయం తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.